PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

| | పేజీంటుద్వారా రూ. పై. | పోస్టుద్వారా రూ. పై. |
|---|---|---|
| సంవత్సర చందా | 26-00 | 31-20 |
| అర్ధ సంవత్సరం | 13-00 | 15-60 |
| 3 మాసములు | 6-50 | 7-80 |

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

J21172

ఆంధ్రప త్రిక చందా వివరాలు

| | స్థానిక ఏజెంటుద్వారా రూ. పై | పోస్టు ద్వారా రూ. పై |
|---|---|---|
| నెల చందా | 4-88 | 5-60 |
| 3 మాసాలకు | 14-50 | 16-50 |
| 6 మాసాలకు | 29-00 | 33-00 |
| సంవత్సరం చందా | 58-00 | 66-00 |

విడి ప్రతి 16 పై. ఆదివారం సంచిక 18 పై.

ఉదయం ** విజయవాడ మంగళవారం 17-4-1973 Regd.H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 60 సంచిక 15 6 పుటలు వెల 16 పైసలు

# ఉపఖండంలోని సమస్యలపట్ల భారత్, బంగ్లాదేశ్‌ల సమిష్టి వైఖరి

## ఉభయ దేశాలమధ్య ఒప్పందం కుదిరినట్లు స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:

భారత ఉపఖండంలో మామూలు పరిస్థితి పునరుద్ధరణ సాధనకై భారత్, బంగ్లాదేశ్‌లు అనుసరించే "ఉమ్మడివైఖరి" గురించి ఒక అంగీకారం కుదిరింది.

అన్ని అంశాలపై కుదిరిన యీ ఒప్పందాన్ని గురించి భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నేడు ప్రకటించారు.

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్‌తో వరుసగా నాల్గు రోజులు సంభాషణలు జరిపిన అనంతరం, శ్రీ స్వరన్ సింగ్, యీ ప్రకటన చేశారు. బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాకా తిరుగు ప్రయాణం నిమిత్తం యీ రాత్రి కలకత్తాకు బయల్దేరి వెళ్లటకు కొన్ని నిమిషాలు ముందు వరకు కూడా, వారిరువురి మధ్య యీ సంభాషణలు సాగినై.

ఈ ఒప్పందాన్ని పేర్కొనే సంయుక్త ప్రకటన ఒకటి రేపు ఏకకాలంలో, ఢాకాలోనూ, ఢిల్లీలోను జారీ చేస్తారు.

ఒప్పందం వివరాలుగానీ, అందలి అంశాలు గానీ, వెంటనే వెల్లడించబడలేదు.

పాక్‌లో బలవంతాన ఉంచివేయబడిన, బెంగాలీల మానవతా సంబంధమైన సమస్యలూ, బంగ్లాదేశ్‌లోని పాకిస్తానీ జాతీయుల వ్యవహారం, భారత్‌లో ఉంచబడిన యుద్ధ ఖైదీల సమస్య, తాము, భారత విదేశాంగ మంత్రి చర్చించనున్న అంశాలు అని, ఏప్రిల్ 13న ఇక్కడకురావటంతోటే, డాక్టర్ హుస్సేన్ సూచించి ఉన్నారు.

మామూలు పరిస్థితి పునరుద్ధరణ సాధనకు, భారత్, పాక్‌లు సిమ్లా ఒప్పందం ద్వారా కట్టుబడిన హామీలను ఆచరణలో పెట్టటానికి, ఒక ప్రయత్నాన్ని ప్రారంభం చేయాలని రెండు దేశాలకు ఉంటున్న ఆకాంక్ష అభిలషణీయమని పేర్కొనబడింది.

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ హుస్సేన్ తో వరుసగా నాల్గు రోజులు సంభాషణలు జరిపిన అనంతరం, శ్రీ స్వరన్ సింగ్, యీ ప్రకటన చేశారు. బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాకా తిరుగు ప్రయాణం నిమిత్తం యీ రాత్రి కలకత్తాకు బయల్దేరి వెళ్లటకు కొన్ని నిమిషాలు ముందు వరకు కూడా, వారిరువురి మధ్య యీ సంభాషణలు సాగినై.

ఈ ఒప్పందాన్ని పేర్కొనే సంయుక్త ప్రకటన ఒకటి రేపు ఏకకాలంలో, ఢాకాలోనూ, ఢిల్లీలోను జారీ చేస్తారు.

ఒప్పందం వివరాలుగానీ, అందలి అంశాలు గానీ, వెంటనే వెల్లడించబడలేదు.

పాక్‌లో బలవంతాన ఉంచివేయబడిన, బెంగాలీల మానవతా సంబంధమైన సమస్యలూ, బంగ్లాదేశ్‌లోని పాకిస్తానీ జాతీయుల వ్యవహారం, భారత్‌లో ఉంచబడిన యుద్ధ ఖైదీల సమస్య, తాము, భారత విదేశాంగ మంత్రి చర్చించనున్న అంశాలు అని, ఏప్రిల్ 13న ఇక్కడకురావటంతోటే, డాక్టర్ హుస్సేన్ సూచించి ఉన్నారు.

మామూలు పరిస్థితి పునరుద్ధరణ సాధనకు, భారత్, పాక్‌లు సిమ్లా ఒప్పందం ద్వారా కట్టుబడిన హామీలను ఆచరణలో పెట్టటానికి, ఒక ప్రయత్నాన్ని ప్రారంభం చేయాలని రెండు దేశాలకు ఉంటున్న ఆకాంక్ష అభిలషణీయమని పేర్కొనబడింది.

పాకిస్తాన్‌లోని బెంగాలీల మానవతా సంబంధమైన సమస్యలూ, బంగ్లాదేశ్‌లో పాకిస్తానీల సమస్యలు పరిష్కారం అయే పక్షంలో యుద్ధ నేరాల విచారణకు కారణం ఉన్నవారు తప్ప, మిగిలిన పాకిస్తానీ యుద్ధ ఖైదీల విడుదలకు అంగీకరించుటకు బంగ్లాదేశ్ ఇదివరకు సుముఖత వ్యక్తం చేసివున్నది.

మామూలు పరిస్థితి తీసుకుని వచ్చేందుకు "ప్రయత్నం" అని పేర్కొనబడేదాన్ని ప్రారంభించుటకు, ఇట నుంచీ, యీ ఉభయ ప్రభుత్వాలు ఏ రీతిగా ఉపక్రమించాలని సంకల్పించినవో, ఇప్పుడు తెలియరాలేదు.

చివరిదాకా యీ సంభాషణల గురించి, పూర్తిగా గుప్తంగా ఉంచబడింది. సంభాషణలు ఫలప్రదంగాను, ప్రయోజనకరంగాను ఉన్నవని అనటం తప్పించి, ఉభయదేశాల ప్రతినిధివర్గాలవారూ, ఇంకేమీ వాటిని గురించి చెప్పలేదు.

పాక్‌లో బలవంతంగా ఉంచివేయబడిన బెంగాలీలు సుమారు 4 లక్షల మంది ఉంటారనీ, పాకిస్తానీ జాతీయత అభిలషించినవారు బంగ్లాదేశ్‌లో కనీసపక్షం 250,000 మంది దాకా ఉంటారనీ పేర్కొనబడింది.

బంగ్లాదేశ్‌లో ఉంటున్న బెంగాలీయేతరుల జనాభా లెక్కల సేకరణను బంగ్లాదేశ్ ప్రభుత్వం, లుబిదవరకే నిర్వహించింది.

బంగ్లాదేశ్‌లో ఇప్పుడు ఉంటున్న ఆ రకం వ్యక్తులు 6 లక్షల మందిలో సుమారు 4 లక్షల మందికి సంబంధించి జనాభాలెక్కలు నిర్వహించబడినవి. ఈ నాల్గు లక్షల మందిలో 250,000 మంది పాక్ జాతీయత కానవని స్పష్టంగా తెలిపి పాకిస్తాన్‌కు తిరిగి వెళ్లాలని ఆకాంక్షను వ్యక్తం చేసి ఉన్నారు.

మిగిలిన వారిలో బంగ్లాదేశ్ పట్ల విదేయత ప్రకటించిన 1స్నర లక్షలమంది బెంగాలీయేతరులు ఇప్పుడు బంగ్లాదేశ్ జాతీయులతో సమాన ప్రాతిపదిక గలవారుగా పరిగణింపబడుతున్నారు.

మామూలుగా బీహారీలని పిలువబడే పాక్ జాతీయులను ఆదిలో వారు అవిభక్త భారత దేశంలోని వివిధ ప్రాంతాలకు చెంది ఉండిన వారయినప్పటికీ స్వీకరించటానికి, ప్రెసిడెంటు భుట్టో వరుసగా ఒకే దోరణిలో నిరాకరిస్తూ వచ్చారు. ఇప్పుడు బంగ్లాదేశ్‌గా తయారైన తూర్పు పాకిస్తాన్ ప్రగతికి వారు తోడ్పడినారనీ, అందువే, ఆదేశంలోనే ఉండిపోవటానికి వారికి హక్కు ఉన్నదనీ, ప్రెసిడెంటు భుట్టో వాదించి ఉన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రత్యే

(మిగతా 5 వ పేజీలో)

"కనీసం పుట్టబోయే నా మనవడి కాలంలో నన్నా తెలుతుందా అంధకు ఈ శాశ్వత పరిష్కారం!"




## ప్రధానితో శ్రీ సరీన్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: శ్రీ హెచ్. పి. సరీన్, (ఆంధ్రప్రదేశ్ గవర్నరుకు సలహాదారు) నేడిచ్చట ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు. రాష్ట్రపతి పాలన కింద వున్న రాష్ట్రంలోని పరిస్థితులను శ్రీ సరీన్ ప్రధానమంత్రికి వివరించినట్లు తెలుస్తున్నది.

## ప్రజలలో సమైక్యం, సహనభావాలు పెంపొందాలి: ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : దేశం తన సమస్యల పరిష్కారానికి శక్తివంతంగా రూపొందేందుకు వీలుగా ప్రజలలో సమైక్యత సహనభావాలు పెంపొందాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఉద్బోధించారు.

ఇక్కడ కొత్తగా నిర్మించిన గాంధిస్మారక హాలుకు శ్రీమతిగాంధి ప్రారంభోత్సవం చేస్తూ, కులతత్వం, సాంఘిక అసమానతల నిర్మూలనకు గాంధిజీ సూచించిన కార్యక్రమం నేటికీ ఎంతో ఉపయుక్తమైనదన్నారు. సమాజం తన బలహీనతలను అధిగమించగలదన్న ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

గాంధేయ సిద్ధాంతం సహా ఏ సిద్ధాంతానికి కట్టుబడని వారిని అసాధారణ వ్యక్తులుగా గాంధిజీ అభివర్ణించారని, కొత్త భావాలను గాంధిజీ అవగాహన చేసుకోనేవారని, కాని మత తత్వంతో పోరాటం, సాంఘిక అసమానతల నిర్మూలన వంటి విషయాలలో మాత్రం ఆయనకు దృఢమైన అభిప్రాయాలు కలవని శ్రీమతి గాంధి అన్నారు.

అయితే ఇవి ప్రత్యేక పరిస్థితులకు అనువైన తాత్కాలిక కార్యక్రమాలని, కాని దురదృష్టవశాత్తు వాటి అమలులో జాతీయమైన ప్రగతి సాధించబడలేదని ఆమె అన్నారు. "గాంధిజీకి మానవాళిపట్ల నమ్మకం ఉంది. ప్రజలు తలచుకుంటే ఏదైనా చేయగలరని ఆయన విశ్వసించేవారు. ఈ మౌలిక సిద్ధాంతానికి మనం అంతా అంకితం కావాలని" ఆమె అన్నారు.

ఈ హాలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అవకాశం కలిగించడంలో పాటు, గాంధేయ సిద్ధాంతాలు, బోధనలపై చర్చలకు వీలు కలిగించగలదన్న ఆశాభావాన్ని శ్రీమతిగాంధి వ్యక్తం చేశారు. పార్లాల్ భవన్‌సంఘంవారు దీనిని నిర్మించారు. ఈ సంఘం ప్రధాని సహాయ నిధికి 21 వేల రూపాయలు చెక్కు శ్రీమతి గాంధికి బహూకరించింది.

—:o:—

## మరో 85 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తికి అనుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : దేశంలో సిమెంట్ కొరతను నివారించడానికి అదనంగా 85 లక్షల టన్నుల సిమెంటును ఉత్పత్తి చేసే పథకాలకు భారతప్రభుత్వం అమోదం తెలిపింది. మరో 65 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తికి కూడా అనుమతించే విషయం పరిశీలనలో ఉన్నది. పర్క్స్ గృహ నిర్మాణ శాఖ సహాయమంత్రి శ్రీ వోక్ మెహతా నేడు లోక్‌సభలో ఈ విషయాలను వ్రాతపూర్వకంగా తెలియజేశారు.

—:o:—

జమ్ము, ఏప్రిల్ 16 : జమ్ము ప్రముఖ సాంఘిక సేవకురాలు శ్రీమతి హుసాన్ అలా కొత్త కాంగ్రెసులో చేరారు. దక్షిణ జమ్ము లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఈమె గత ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు.

## పోలీసు కాల్పుల్లో ఒక వ్యక్తి మరణంపై భిన్న నివేదికలు

స్వకీయ విలేఖరి

విశాఖపట్నం, ఏప్రిల్ 16 : గత బుధవారి 7వ తేదీన విశాఖపట్నంలో జరిగిన కాల్పుల సందర్భంగా మరణించిన ఒక వ్యక్తి, తన వద్ద గల డ్రేలుడు సామానువల్ల చనిపోయాడని ప్రభుత్వానికి పోలీసులు నివేదిక పంపారు. కాని ఆ వ్యక్తి శరీరంలో 303 రైఫిల్ గుండు ముక్కలు ఉన్నట్లు శవ పరీక్షలో తేలింది.

వ్యక్తి మరణంపై వచ్చిన ఈ రెండు నివేదికలలో వచ్చిన తేడాను గురించి స్థానిక పోలీసు అధికారులను ప్రభుత్వం అడిగినట్లు తెలిసింది.

ఈ విషయంపై మేజిస్ట్రేట్ దర్యాప్తు వాదనీ, న్యాయవిచారణ జరపడానికి తగిన విషయమనీ న్యాయవాదులు, ఇతర రాజకీయ నాయకులు ఇప్పుడు భావిస్తున్నారు. అందువల్ల గవర్నర్ పంపా దారు తక్షణమే న్యాయ విచారణకు ఉత్తర్వు జారీ చేయాలని కూడా వీరు కోరుతున్నారు.

## ఉద్యోగుల వేతనాలు, కరవుభత్యం పెంపువల్ల కలిగే అదనపు భారం కేంద్రం భరించాలి

### ఆర్థిక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల వేతనాల స్కేళ్లను, కరువుభత్యాన్ని తరచుగా సవరిస్తున్నందువల్ల రాష్ట్రాలకు అదనపు భారం కలుగుతున్నదని, ఇటువంటి అనాంతరపు వ్యయాలను రాష్ట్రాలకు గ్రాంటు ద్వారా కేంద్రం భరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన గల ఆరవ ఆర్థిక సంఘానికి సమర్పించిన వినతి పత్రంలో కోరింది.

వేతనాలు, కరవుభత్యం సవరణలవల్ల కలిగే వ్యయం భరించడం అనివార్యమని, కాగా బడ్జెట్‌లో పేర్కొనబడని అలాంటి వ్యయాలను రాష్ట్రాలు భరించేందుకు వీలయిన ఆదాయం లేదని రాష్ట్ర ప్రభుత్వం తన పత్రంలో పేర్కొన్నది. ఇదిగాక కేంద్రఆర్థిక విధానాలు ఫలితంగా అర్థిక వ్యవస్థపై పడేద్రవ్యోల్బణఫలితాలవల్ల తనవిధంగా వేతనాలభత్యాల సవరణఅవసరమవుతున్నదని, కనుక అటువంటి వ్యయాన్ని కేంద్రం గ్రాంటుల రూపంలో భరించాలని సూచించింది.

1972 జనవరి ఒకటవ తేదీ తర్వాత రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సవరించే కరవు భత్యాలవల్ల పెరిగిన ఖర్చులను ఆర్థికసంఘం పరిగణనలోకి తీసుకోదన్న ఆరవ ఆర్థికసంఘం వైఖరిని గురించి వినతిపత్రం ప్రస్తావిస్తూ ఇటువంటి అంశాల పై అయ్యే ఖర్చులను ఆర్థిక సంఘం పరిగణనలోకి తీసుకోవాలని కోరింది.

## సికిందరాబాద్ బెంగుళూర్ ఎక్స్‌ప్రెస్‌కు డీసెల్ ఇంజన్

అనంతపురం, ఏప్రిల్ 16 : సికిందరాబాద్—బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌కు డీసెల్ ఇంజన్ ఏర్పాటు చేశారు. దక్షిణరైల్వే గుంటకల్ డివిజన్ సూపరింటెండెంట్ శ్రీ ఎన్. శేషాచలం నిన్న గుంటకల్ జంక్షన్ వద్ద దీనికి ప్రారంభోత్సవం చేశారు.

సికిందరాబాద్—బెంగుళూరు, బెంగుళూరు—సికిందరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లు ఇక నుంచి గుంటకల్ బెంగుళూరు మధ్య డీసెల్ ఇంజన్‌తో నడుస్తాయి.

డీసెల్ఇంజన్ ఏర్పాటు చేయడం వల్ల రైలులో అధికంగా సీట్లు సమకూర్చడానికి వీలవుతుందనీ, బెంగుళూరు, మైసూరు పోదలచిన వారికి ఆ విధంగా సహాయం జరుగుతుందని శ్రీ శేషాచలం తెలిపారు.

—:o:—

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : నూలు పంపిణీలో ప్రస్తుత పరిస్థితిని గురించి వాణిజ్య మంత్రి లోక్‌సభలో ఒక ప్రకటన చేయాలని ప్రతిపక్ష నాయకులు ఇద్దరు చేసిన సూచనను సభాపతి అంగీకరించారు.

## రాజానగరం వద్ద రు. 6 వేలు విలువగల రాగితీగెలు స్వాధీనం: 4గురి అరెస్టు

రాజమండ్రి, ఏప్రిల్ 16: రాజమండ్రి తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. కె. జె. రాజు, గోకవరం సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ కె. గోవిందరావు, వారి సిబ్బందితో దాడి చేసి రాజానగరం వద్ద సక్కా వెంకటరమణ అనే కుర్రవాడు, తిరుపతి, కోన వీరయ్య, రాజమండ్రి, సూరా సుబ్బారావు రాజమండ్రి, పిరుగు గనిరాజు పెద్దాపురం అను వారిని అరెస్టు చేసి వారి వారి స్వాధీనంలో గల సుమారు 6 వేల రూపాయలు కిమ్మతు గల టెలిగ్రాఫ్ తీగెలను పట్టుకున్నారు. ముద్దాయిలను స్థానిక సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేటు శ్రీ కె. శ్రీహరిరావు ముందు హాజరు పెట్టగా వాయిదా వేసినారు. (స్వయం)

## ఆంధ్రలో ఆహారధాన్యాల అధికోత్పత్తికి కేంద్రం చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : ఆంధ్రలో అనేక కారణాలవల్ల 1964 65 నుంచి దాదాపు స్థిరంగా వుండిపోయిన ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంపు చేయడానికి కేంద్ర ఆహార వ్యవసాయశాఖవారు చెక్కు చర్యలు తీసుకున్నట్టు నేడు లోక్ సభకు తెలియ జేయబడింది.

—:o:—

## సోషలిస్టు ఫోరం రద్దుకు నిర్ణయం

### సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీలోని సోషలిస్టు కార్యవర్గ ఫోరం నేడు తనను తాను రద్దు చేసుకున్నది.

రేపు యిక్కడ సమావేశంకానున్న తన కేంద్ర పాలక సంఘానికి, ఫోరంను రద్దు చేయాలన్న సిఫార్సును అందజేసింది.

ఫోరం సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయాలు జరిగాయి. ఇది ఏకగ్రీవంగా జరిగినట్లు చెప్పబడుతున్నది. ఈ సమావేశానికి ఫోరం కెయిర్మెన్ శ్రీ రామకృష్ణ హెగ్డే అధ్యక్షత వహించారు.

## 72 నగరాలకు బృహత్ పథకాలు

### కేంద్రంచే రు. 5 కోట్ల కేటాయింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : దేశంలో 72 నగరాలకు బృహత్ పథకాలు రూపొందించడానికి కేంద్రప్రభుత్వం అయిదుకోట్ల రూపాయలు కేటాయించింది, హౌసింగ్ శాఖ సహాయమంత్రి శ్రీ ఎం. పి. దాగా నేడు లోక్‌సభలో చెప్పారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : బొకారోలో ఈ నెల 11న పోలీసు కాల్పులకు దారితీసిన సంఘటనల పట్ల ఉపక్కు—గనుల శాఖ మంత్రి లోక్‌సభలో తన వివరాన్ని ప్రకటించారు.

## జాతీయ జలగ్రిడ్ ఏర్పాటు విద్యుదుత్పత్తి రెట్టింపు కర్తవ్యాలు

### అతి ప్రధానమైనవని లోక్‌సభలో డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: జాతీయ నీటి గ్రిడ్‌ను ఏర్పాటు చేయటం, విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని రెట్టింపు చేయటం, దేశంలో నెరవేర్చవలసిన అత్యంత ప్రధానమైన కర్తవ్యాలు అని, నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు పేర్కొన్నారు.

అనావృష్టి బాధిత ప్రాంతాల్లో జనాభాను అంతం చేయటానికిగాను, దేశ జనాభాను పెరుగుతూ వాడేట్లు చూసేనిమిత్తం జాతీయ నీటి గ్రిడ్ అవసరం కాగా ఈ ఆర్థిక అభివృద్ధికి విద్యుదుత్పత్తి భారీ పెట్టుబడుల ప్రధానాంశం అవుతుందని డాక్టర్ రావు వివరించారు. తమ శాఖ పద్దులపై చర్చకు ముగింపుగా లోక్‌సభలో సమాధానం ఇస్తూ డాక్టర్ రావు ఆ విధంగా చెప్పారు.

జాతీయ నీటి గ్రిడ్ విషయమై వివిధ ప్రాంతీయ ప్రయోజనాల గురించి వెలిబుచ్చబడిన భయాలు అనవసరం అని డాక్టర్ రావు అన్నారు. లోగడ నిర్వహించిన లీరును దృష్టిలో పెట్టుకొని, అయిదవ ప్రణాళిక కాలంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదన స్థాయిలను అదనంగా సుమారు 18 మిలియన్ కిలోవాట్ల నుంచి 20 మిలియన్ కిలోవాట్లకు దాకా పెంచటానికి జంకవలసిన పని లేదు అని కూడా డాక్టర్ రావు పేర్కొన్నారు.

జాతీయ నీటి గ్రిడ్ పథకం ముందు గంగా నదీలోయలోని అనావృష్టి ప్రాంతాలకు వీలు కలిగేటట్లు ఆయన చెప్పారు. ఈ గ్రిడ్ దేశంలో ప్రధాన నదీ ఖండాల మధ్య కలుపుతుందనీ, అందువల్ల దీనిని, సెంట్రల్ యునియన్ లోపలిభాగాలలో వున్నటువంటి ప్రాజెక్టులతో పోల్చరాదనీ ఆయన పేర్కొన్నారు.

లోక్‌సభలో కేంద్రమంత్రి ప్రకటన

## గోధుమ, జొన్న సేకరణ ధరల్లో మార్పు ఉండదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : గోధుమకు జొన్నకు సంబంధించిన సేకరణ ధరలను సవరించే ఆలోచన ఏదీ ప్రస్తుతానికి లేదనీ నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన సేకరణధరలు (క్వింటాల్‌కు) ఈ విధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు. దేశవాళీ ఎర్ర గోధుమలు— రు.71 నుంచి రు. 74, ఇతర రకాలు రు. 76. నిర్ధేశితమైన మేలురకాలు – రు. 82, బజ్రా రు. 60, జొన్న— రు. 58, రాగి రు. 57 కోడో, కుట్కి రు. 50.

## ఈ ఏడు ధాన్యాల సేకరణకు రు 1050 కోట్ల పెట్టుబడి: షిండే వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : 1973—74లో ఆహారధాన్యాల సేకరణకు మొత్తం పెట్టుబడి, ప్రస్తుత అంచనాల ప్రకారం 1050 కోట్ల రూపాయలని అంచనా వేయబడిందని వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అయితే ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహారధాన్యాల విక్రయం వల్ల సమాళ్లు కూడా ఉంటాయి గనుక పై మొత్తము పూర్తిగా వినియోగించవలసిన అవసరం ఉండదని ఆయన అన్నారు. వాస్తవంగా వెచ్చించవలసిన మొత్తము 810 కోట్ల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు.

ఆహార వాణిజ్య సంస్థకు ప్రస్తుతం స్టేట్ బ్యాంకు నుంచి 440 కోట్ల రూపాయల వోవర్ డ్రాఫ్టు తీసుకునే సదుపాయము ఉన్నదని, ప్రభుత్వమునుంచి 150 కోట్ల రూపాయల ఋణం లభిస్తుందని ఆయన చెప్పారు. అందువల్ల అదనంగా 220 కోట్ల రూపాయలు అవసరమవుతాయని స్టేట్ బ్యాంక్ నుంచి తీసుకునే వోవర్‌డ్రాఫ్టును 660 కోట్లకు పెంచడం ద్వారా ఈ అవసరం తీర్చాలని సంకల్పించబడిందని ఆయన వివరించారు.

వరి, నూనెగింజల ఉత్పత్తిలో పెరుగుదల సరిసానాలు గురించి ఈ నెల 13న హైదరాబాదులో జూబిలీహాలులో రాష్ట్ర స్థాయిలో జరిగిన సదస్సుకు రాష్ట్ర గవర్నర్ ఖండూభాయ్‌దేశాయ్ ప్రారంభోత్సవం చేశారు. వేదికపై గవర్నర్ సంపోదారు శ్రీ వి. కె. రావు కూడా ఉన్నారు.

## రాజధానిలో మునిస్వామి సంఘం చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 16 ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కోసం కృషి చేయడానికి ఒక కొత్త రాజకీయపక్షం ఏర్పాటు చేయడం విషయంలో జరిగినదేమంటి... ఆంధ్ర పేర్పాటువాద నాయకులలో కూడిన తాత్కాలిక సంఘం నేటి సాయంత్రం ఇక్కడ దాదాపు నాలుగు గంటలసేపు సమావేశమై నిర్ణయం ఏదీ తీసుకోకుండా వాయిదా పడింది

ఈ సంఘ సమావేశం మరం రెండు మూడు రోజులలో రాజధానిలోనే మరొకమారు జరుగుతుంది. అప్పుడు కొత్తపార్టీ విషయమై తమ సిఫార్సులను సంఘం నిర్ణయిస్తుంది.

నేటి సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ డి. మునిస్వామిలోపాటు శ్రీయుతులు బోళ్ల సత్యనారాయణ, సాగి సూర్యనారాయణ రాజు, కాసు వెంగళరెడ్డి, చనుమోలు వెంకటరావు, జి. కమలాదేవి, సి. వి. కె రావు, పి రాజగోపాలనాయుడుగార్లు హాజరైనారు,

కొత్తపార్టీని ఏర్పాటు చేయాలా వద్దా అనే విషయమై అనేక మంది వ్యక్తులకు సంఘాలకు, సంస్థలకు పంపిన ప్రశ్నావళికి వచ్చిన సమాధానాలను నేటి సమావేశంలో పరిశీలించారు. సుమారు వెయ్యి చోట్ల నుంచి ఈ సమాధానాలు వచ్చినవని, వారిలో అధిక సంఖ్యాకులు ప్రత్యేక రాజకీయ పక్షం ఏర్పాటును సమర్థించారని సంఘ సభ్యులు కొందరు అన్నారు.

ఈ సంఘం తీర్పు నివేదికను తయారు చేసే ముందు అభిప్రాయ సంబంధాలు పొందడానికి అందుబాటులో ఉండడం కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే వరకు హైదరాబాద్‌కు రానని లోగడ చేసిన ప్రతిజ్ఞను విడనాడి వెంటనే హైదరాబాద్ రావాలని అర్థిస్తూ సమావేశం ఒక తీర్మానం చేసింది.

సమావేశానంతరం శ్రీ మునిస్వామి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతంలో అల్పసంఖ్యాక ప్రజానీకం ప్రత్యేక రాజకీయ పార్టీ ఏర్పాటును గట్టిగా కోరుతున్నారని, ఈ విషయంలో ఎటువంటి అనుమానం ఎవ్వరికీ ఉండనవసరం లేదని అన్నారు ఈ సందర్భంలో పంపిన ప్రశ్నలకు సమాధానాలు, వారు తమ అభిప్రాయాలు పంపిన వ్యక్తులకు, సంస్థలకు, వాటి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశం మరొక తీర్మానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

నేనీ నుంచి, ప్రత్యేక రాష్ట్రవాది అయిన శ్రీ పొంగర జగ్గయ్య కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

## రాష్ట్రపతి న్యూఢిల్లీ పునరాగమనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : గోవా, కేరళ, మైసూరులలో పదిరోజుల పర్యటనానంతరం రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడకు తిరిగి వచ్చారు.

## టి. సోల్లాగ్రత

విజయవాడ, ఏప్రిల్ 16 నేటి అత్యధిక ఉష్ణోగ్రత 101.1 డిగ్రీల ఫారన్‌హైట్.

## ఈ ఏడు మరో 5 లక్షల మందికి ఉపాధి కల్పించే ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : 1973—74 సంవత్సరాలలో విద్యావంతులయిన 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ప్రతిపాదన పరిశీలనలో వున్నదని, నేడు లోక్‌సభలో తెలియ జేయబడింది.

మొదటి డిగ్రీ యివ్వడానికి ముందు కొంతకాలం జాలీలు చేసేలా ఒక పథకం తయారు చేసే ప్రతిపాదన వున్నదా అని అడగగా ఈ విషయం పరిశీలనలో వున్నదని ప్రొఫెసర్ నూరుల్ హసన్ తెలిపారు.

## దక్షిణ రైల్వే — గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం. 60 తేదీ 29.3.73

పై నోటీసు మద్రాసుండెట తెది 6—4—73 పత్రికలో పేజి 2 నందును, విజయవాడ యందలి 7—4—73 పత్రికలో పేజి 5 యందును ప్రకటింపబడినది.

ఈ ప్రకటనలోని స్టేటుమెంటునకు బదులుగా "పై 1 వ నెంబరు తాలూకు ఒక్కొక్క అయిటమునకు ఎర్నెస్టు సొమ్ము రు. 1000. టెండరు ఫారముల సెట్టు ఒకటికి రు. 5" అని ప్రకటింపబడినది. దీనిని సవరించి "పై 1 వ నెంబరు తాలూకు అయిటముల వన్నింటికి కలిసి చెల్లించవలసిన యెర్నెస్టు సొమ్ము రు. 1000, అన్నింటికి కలిసిన టెండరు ఫారముల సెట్టు ఖరీదు రు. 5" అని చదువుకొని కోరడమైనది.

## తాడేపల్లిగూడెం నుంచి బియ్యం రవాణాకు వ్యాగన్లు

### మిల్లర్ల కోర్కె పరిశీలనకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ హామీ

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 16 : తాడేపల్లిగూడెం నుంచి హైదరాబాద్‌కు బియ్యాన్ని రవాణా చేయడానికి టార్పాలిన్ 40 వ్యాగన్లను ప్రతి రోజూ కేటాయించే అవకాశం గురించి పరిశీలించగలమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కాల్ రైస్‌మిల్లర్లకు హామీ ఇచ్చారు. అన్ని వ్యాగన్లు భారత ఆహారసంస్థకే కేటాయించబడు తున్నాయని ప్రయివేట్ వాణిజ్యానికిగాను ప్రతి రోజూ అయిదు వ్యాగన్లను కేటాయించాలని మిల్లర్లు శ్రీ కాల్‌కు విజ్ఞప్తి చేశారు.

### కోనాలచెరువు మరమ్మతు

పశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ గోవింద రాజన్ ఇటీవల ఇక్కడకు సమీపంలోని కోనాలగ్రామాన్ని సందర్శించారు. 40 వేల ఖర్చుతో కోనాల చెరువుకు జరుగుతున్న మరమ్మత్తులను ఆయన సమీక్షించారు. దుర్భిక్ష నివారణ పథకం క్రింద ఈ పనులు జరుగుతున్నాయి.

## పట్టణవర్తక సంఘం వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం పట్టణ వర్తక సంఘం 20వ వార్షికోత్సవం శ్రీ ఈలి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి 1972—73 నివేదికను చదివారు. (స్వ.వి.)

——:o:——

రావల్పిండి, ఏప్రిల్ 16 : పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ, ఖ్యయ్యాంముస్లింలీగు, యునైటెడ్ ఫ్రంట్ ఇండిపెండెంట్లు కలిసి నిన్న వాయువ్య సరిహద్దు రాష్ట్రములో కొత్త మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.


EDUCATIONAL

Practical Training Course in Modern (Alloepathic) Medicine లో 27.5.73నుండి 5.6.73వరకు తెలుగు ఇంగ్లీషులో M B B S డాక్టర్లచే జరుగును. Tamil Nadu Homoeopathey Registration కు పోయేవుడుదును.
AMTC,30,N.V.Street,Madras21

కరెంటు లేదనా మీ చింత ?
ఉన్నది మీ చెంత హెచ్. ఎం. సి.
2. కె. వి. నుండి 400 కె. వి. ఏ. వరకు అన్ని రకములైన జనరేటర్లు మీవద్ద రెడీ స్టాకుగా దొరకును. అంతేకాక డీజిల్ ఇంజన్లుకూడా 60హెచ్.పి.వరకు దొరకును.
వివరములకు :
హిందూస్థాన్ మెషిన్ క్రాఫ్ట్,
286, లింగిచెట్టి వీధి,
మద్రాసు—1


## తంతి తపాలా శాఖ

1973—74 కాలములో నెల్లూరు టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ డివిజన్‌నందు ఆనగా నెల్లూరు, కడప, చిత్తూరు జిల్లాలలో తంతి తపాల శాఖ భవనములకు ఒక్కొక్క నందర్భములో రు. 5000/ వరకు చిన్నతరహా పనులు, వార్షిక మరామతులు చేయుటకు డివిజనల్ ఇంజినీర్, టెలిగ్రాఫ్స్, నెల్లూరు (ఎ. పి.) వారు 2-5-73 సా. 4 గంటల వరకు సీలువేసినకవర్లలో రాష్ట్ర పి.డబ్ల్యు.డి., ఎం. ఇ. ఎస్. పి అండ్ టి సివిల్‌వింగ్ పి. టి. ఇంజనీరింగ్, రైల్వేస్ పి.సి. డబ్ల్యు.డి. అకు చెందిన కంట్రాక్టర్లనుండి టెండర్లను కోరుతున్నారు. వానిని అదే రోజు సా.4.30గంటలకు తెరిచెదరు. టెండరు ఫారములు, కాంట్రాక్టు నిబంధనలను రు2.00 వంతున స్వయంగా లేక మనిఆర్డరు ద్వారా చెల్లించి (తిరిగి యివ్వబడదు.) 26.4.73 వరకు పొందవచ్చును.

davp 710(26)73

## ఏజెంట్లు కావలెను

ఈ కింది వూళ్లలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

| ఊరు | జిల్లా |
|---|---|
| చేబ్రోలు | గుంటూరు |
| మేడికొండూరు | ,, |
| విడుమోలు | కృష్ణా |
| కాజ | ,, |
| మహబూబాబాద్ | వరంగల్ |
| కేసముద్రం | ,, |

మేనేజరు, ఆంధ్రపత్రిక

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం — పబ్లిక్ వర్క్స్ శాఖ

నిర్మాణ విభాగం — గోదావరి బ్యారేజ్ ప్రాజెక్టు, ధవళేశ్వరం

టెండరు నోటీసు నెం. 2/72—73 కు సవరణ

| చదువుము | బదులు |
|---|---|
| 1. అ. 36 ఎం. ఎం. | 1. అ. 30 ఎం. ఎం. |
| 2. రాజమండ్రి ఇన్నీస్ పేటలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో చెల్లింపు జరిగే విధంగా ధవళేశ్వరంలోని గోదావరి బ్యారేజ్ మెకానికల్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేర డిమాండ్ డ్రాఫ్టు రూపంలో టెండరు పత్రాల విలువ చెల్లించాలి. | 2. రాజమండ్రి ఇన్నీస్ పేటలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో చెల్లింపు జరిగే విధంగా ధవళేశ్వరంలోని గోదావరి బ్యారేజ్ మండిలర్ వర్క్స్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేర డిమాండ్ డ్రాఫ్టు రూపంలో టెండరు పత్రాల విలువ చెల్లించాలి. |

(సం) ఆర్. వి. రావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.,
గోదావరి బ్యారేజ్ ప్రాజెక్టు, ధవళేశ్వరం.

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

Form STU స్కీం నెం 46/73

[1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315వ నిబంధన]

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతముగాను, చౌకగాను, పొదుపుగాను, క్రమ పద్ధతిలోనూ రోడ్డురవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది 1వ షెడ్యూలులోని ప్రాంతము/మార్గములకు సంబంధించినరోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయములోనున్నది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు 2 లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి, 1939, మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

### షెడ్యూలు-1

1. ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము — వినుకొండ నుండి వినుకొండ తేక మార్గము.

### షెడ్యూలు-2

| | | |
|---|---|---|
| 1. | మార్గం (బయలుదేరు స్థలం, గమ్య స్థానం — మార్గములోని ముఖ్యస్టేషనులు మార్గం దూరం.) | వినుకొండ నుండి వినుకొండ (వయా) ఈపూరు, ముప్పాళ్ల, రొంపిచెర్ల, సంతమాగులూరు (72 కి.మీ) |
| 2. | టవున్ సర్వీసా లేక మఫిషియల్‌సర్వీసా? మఫిషియల్ సర్వీసు అయినట్లయితే, ఆర్డినరీ సర్వీసా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా తెలుపుము. | మఫిషియల్ సర్వీసు — స్టేజి క్యారేజి—ఆర్డినరీ |
| 3. | ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా తొలగించి రోడ్డు రవాణా సంస్థ నిర్వహించదలచిన స్టేజి క్యారేజీల సంఖ్య. (ఎ) ఛైపు (బి) కెపాసిటి | ఇతరులను పూర్తిగా తొలగించి 1 బస్ నడుపుటకు ఉద్దేశించబడినది. సెలూను. 31 నుండి 54 సీటింగ్ కెపాసిటీ. |
| 4. | ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించదలచిన ట్రిప్పుల సంఖ్య. | ఇతర వ్యక్తులను పూర్తిగా తొలగించి 4 రవుండ్ ట్రిప్‌లను నడపదలచిఉన్నది |
| 5. | బండ్లు ఏ యే వేళలో నడుపదలచినది. | రాక పోకల వేళలు ఈ క్రింద ఇవ్వబడినది. |
| 6. | సర్వీసుల క్రమ నిర్వహణకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడు బస్సుల సంఖ్య.. | షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తము బస్సుల సంఖ్యలో 12½ శాతం రిజర్వులో ఉంచబడును. |
| 7. | బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్స్‌కు మరామతులకు చేయదలచిన ఏర్పాట్లు. | ప్రస్తుతం ఉన్న మరియు ఎ పి ఎస్ ఆర్ టి సి క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిల్పుటకు, మెయింటెనెన్స్‌కు, రిపేర్లకు వసతులు ఉండగలవు. |
| 8. | ప్రయాణికుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు. | ముఖ్య కూడలి ప్రాంతములలో బస్ స్టేషనులు మరియు హాల్ట్ షెల్టర్లు నిర్మించబడును. అదనముగా వేసవి కాలములో ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును. |
| 9. | మార్గంలో గల స్టాండులు, హాల్టులందు బస్సుల రాకపోకల తెలియపరచు ఏర్పాట్లు. | బస్సు స్టేషనులు నిర్మించబడేముఖ్యకూడలి ప్రాంతములలో బస్‌ల రాక పోకలు తెలిపే బోర్డులు ఉంచబడును. |
| 10. | ప్రయాణికులతో పాటు సరకులను కూడా అనుమతించెదరా ? | ప్రయాణికులు, వారి స్వంతలగేజితోపాటు వార్తాపత్రికల పార్శెళ్ళు, మనుష్యులవెంట రానటువంటి పార్శెళ్ళు, పోస్టల్ మెయిల్ సంచులు అనుమతించబడును. |
| 11. | రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారము. | — |

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాద్—20
తేది : 2—4—1973

(సం) ఎం. ఆర్. బాజి
హోదా : జనరల్ మేనేజరు.
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
(రాష్ట్ర రవాణా సంస్థ)

### స్కీం నెం. 46/73 కు అనుబంధము

వినుకొండ నుండి ఈపూరు, ముప్పాళ్ల, రొంపిచెర్ల, సంతమాగులూరు, వినుకొండ

| స్టేజి | | వేళలు | |
|---|---|---|---|
| | | గం. ని. | గం. ని. |
| వినుకొండ | పోక | 5—00 | 12—00 |
| ఈపూరు | పోక | 5—40 | 12—40 |
| ముప్పాళ్ల | పోక | 6—00 | 13—00 |
| రొంపిచెర్ల | పోక | 6—20 | 13—20 |
| సంతమాగులూరు | పోక | 6—40 | 13—40 |
| వినుకొండ | రాక | 7—40 | 14—40 |

వినుకొండ నుండి సంతమాగులూరు, రొంపిచెర్ల, ముప్పాళ్ల, ఈపూరు, వినుకొండ

| స్టేజి | | వేళలు | |
|---|---|---|---|
| | | గం. ని. | గం. ని. |
| వినుకొండ | పోక | 8—15 | 16—15 |
| సంతమాగులూరు | పోక | 9—15 | 17—15 |
| రొంపిచెర్ల | పోక | 9—35 | 17—35 |
| ముప్పాళ | పోక | 9—55 | 17—55 |
| ఈపూరు | పోక | 10—15 | 18—15 |
| వినుకొండ | రాక | 10—55 | 18—55 |

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

Form STU స్కీం నెం. 64/73

(1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315వ నిబంధన]

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతముగాను, చౌకగాను పొదుపుగాను, క్రమ పద్ధతిలోనూ రోడ్డురవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది 1వ షెడ్యూలులోని ప్రాంతము/మార్గములకు సంబంధించినరోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయములోనున్నది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి, 1939, మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

### షెడ్యూలు—1

1. ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము — వినుకొండ నుండి—మెల్లవాగు తేక మార్గము.

### షెడ్యూలు-2

| | | |
|---|---|---|
| 1. | మార్గం (బయలుదేరు స్థలం, గమ్య స్థానం — మార్గములోని ముఖ్యస్టేషనులు మార్గం దూరం.) | వినుకొండ నుండి మెల్లవాగు (వయా) లంబాడికాలవి, మూగచింతలపాడు, బొల్లవల్లి, మైనింగ్‌కాలవి, రేమిడిచెర్ల, (50 కి.మీ.) |
| 2. | టవున్ సర్వీసా లేక మఫిషియల్‌సర్వీసా? మఫిషియల్ సర్వీసు అయినట్లయితే, ఆర్డినరీ సర్వీసా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా తెలుపుము. | మఫిషియల్ సర్వీసు, స్టేజి క్యారేజి—ఆర్డినరీ |
| 3. | ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా తొలగించి రోడ్డు రవాణా సంస్థ నిర్వహించదలచిన స్టేజి క్యారేజీల సంఖ్య. (ఎ) ఛైపు (బి) కెపాసిటి | ఈ క్రింది 'గమనిక' లో తెలిపినవ్యక్తులమినహా ఇతరులను పూర్తిగా తొలగించి 1 బస్ నడుపుటకు ఉద్దేశించబడినది. సెలూను. 31 నుండి 54 సీటింగ్ కెపాసిటీ. |
| 4. | ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించదలచిన ట్రిప్పుల సంఖ్య. | ఈ క్రింది గమనికలో తెలిపిన పరిమితికి మినహా ఇతరవ్యక్తులను పూర్తిగా తొలగించి 3 రవుండ్ ట్రిప్‌లను నడపదలచిఉన్నది |
| 5. | బండ్లు ఏ యే వేళలో నడుపదలచినది. | రాక పోకల వేళలు ఈ క్రింద ఇవ్వబడినది. |
| 6. | సర్వీసుల క్రమ నిర్వహణకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడు బస్సుల సంఖ్య.. | షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తము బస్సుల సంఖ్యలో 12½ శాతం రిజర్వులో ఉంచబడును. |
| 7. | బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్స్‌కు మరామతులకు చేయదలచిన ఏర్పాట్లు. | ప్రస్తుతం ఉన్న మరియు ఎ పి ఎస్ ఆర్ టి సి క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిల్పుటకు, మెయింటెనెన్స్‌కు, రిపేర్లకు వసతులు ఉండగలవు. |
| 8. | ప్రయాణికుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు. | ముఖ్య కూడలి ప్రాంతములలో బస్ స్టేషనులు మరియు హాల్ట్ షెల్టర్లు నిర్మించబడును. అదనముగా వేసవి కాలములో ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును. |
| 9. | మార్గంలో గల స్టాండులు, హాల్టులందు బస్సుల రాకపోకల తెలియపరచు ఏర్పాట్లు. | బస్సు స్టేషనులు నిర్మించబడేముఖ్యకూడలి ప్రాంతములలో బస్‌ల రాక పోకలు తెలిపే బోర్డులు ఉంచబడును. |
| 10. | ప్రయాణికులతో పాటు సరకులను కూడా అనుమతించెదరా ? | ప్రయాణికులు, వారి స్వంతలగేజితోపాటు వార్తాపత్రికల పార్శెళ్ళు, మనుష్యులవెంట రానటువంటి పార్శెళ్ళు, పోస్టల్ మెయిల్ సంచులు అనుమతించబడును. |
| 11. | రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారము. | — |

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాద్—20
తేది : 2—4—1973

(సం.) ఎం. ఆర్. బాజి,
హోదా : జనరల్ మేనేజరు.
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (రాష్ట్ర రవాణా సంస్థ)

గమనిక : ఈ పథకము వర్తించనివి : ఉద్దేశించిన మార్గములో టవున్‌సర్వీసులకు లేక మఫిషియల్ సర్వీసులకు 8 కి.మీ. మించిన దూరమునకు స్టేజి క్యారేజీలర్మిట్లు కలిగియున్నవారు, ఇతర రాష్ట్ర రవాణాసంస్థలు.

### స్కీం నెం. 64/73 కు అనుబంధము

వినుకొండ నుండి మెల్లవాగు (వయా) లంబాడి కాలవి, మూగచింతలపాడు, బొల్లవల్లి, మైనింగ్ కాలవి, రేమిడిచెర్ల

| స్టేజి | | వేళలు | | |
|---|---|---|---|---|
| | | గం.ని. | గం.ని. | గం.ని. |
| వినుకొండ | పోక | 5—30 | 10—30 | 16—30 |
| బొల్లవల్లి | రాక | 6—10 | 11—10 | 17—10 |
| | పోక | 6—15 | 11—15 | 17—15 |
| రేమిడిచెర్ల | రాక | 6—35 | 11—35 | 17—35 |
| | పోక | 6—40 | 11—40 | 17—40 |
| మెల్లవాగు | రాక | 7—10 | 12—10 | 18—10 |
| | | 7—40 | 12—40 | 18—40 |
| రేమిడిచెర్ల | రాక | 8—10 | 13—10 | 19—10 |
| | పోక | 8—15 | 13—15 | 19—15 |
| బొల్లవల్లి | రాక | 8—35 | 13—35 | 19—35 |
| | పోక | 8—40 | 13—40 | 19—40 |
| వినుకొండ | రాక | 9—20 | 14—20 | 20—20 |

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

### కొత్తగూడెం థెర్మల్ పవర్ స్టేషన్

షార్టు టెండరు నోటీసు 2/73

ఈ క్రింద తెలిపిన ప్రదేశముల నుండి 20,000 మెట్రిక్‌టన్నుల బొగ్గును రవాణా చేయుటకొరకై ట్రిప్లికేటులో సీలువేసిన టెండర్లను 7—5—1973 సా. 5 గంటలవరకు ఈ క్రింది సంతకపుదారునిచే స్వీకరించబడి 8—5—1973 సా. 3—30 గంటలకు పోజరైన టెండరర్లు లేకవారి అనుమతి పొందిన ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

1. గౌతమఖని గనులు మరియు 10&11 ఇన్‌క్లయిన్స్ నుండి.
2. పి. ఎస్. పి పరిసరముల నుండి.
3. పాలంపల్లి గనుల నుండి.
4. జవహర్ ఖని గనుల నుండి.
5. యెల్లందు గనుల నుండి.
6. 21 ఇన్‌క్లయిన్ నుండి.

సదరు బొగ్గును కొత్తగూడెంథెర్మల్‌పవర్‌స్టేషన్ 'బి' స్టేషను కోల్‌యార్డు వద్దకు రవాణా చేయవలెను. లోడింగ్, అన్‌లోడింగ్ మరియు పెద్ద ముక్కలను 50 ఎంఎంకైజాకు తగ్గించి పగులగొట్టుట పనులు కూడా యిందు చేర్చబడినవి.

బొగ్గుతోపాటు కనిపించిన యితర విధములైన ఏ వస్తువునుగాని లారీలో లోడుచేయుటకుముందే తీసివేయవలెను. రవాణా చేయవలసిన పై తెలిపిన ప్రమాణము సుమారుగా తెలియపర్చబడినది. ఆంధ్రప్రదేశ్ స్టేట్‌ఎలెక్ట్రిసిటిబోర్డు యిచ్చిననుసరించి ఈ ప్రమాణము మార్పు చేయవచ్చును.

టెండరర్లు టెండరు కవరుపైన "బోర్డుయొక్క షరతులు, నిబంధనలను ఆమోదించినామనియు, టెండరు విలువలో 2½ శాతము ధరావతు క్రింద జతపర్చితి"మనియు స్పష్టంగా వ్రాయవలెను. పై నిబంధనను పాటించని టెండర్లను కవరు విప్పిచూడకుండాగనే వెనకకు త్రిప్పివేయబడుగును.

ధరావతు డబ్బును స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ హైదరాబాద్, పాల్వంచ బ్రాంచి మీద చీఫ్‌అకౌంటెంట్, O&M, కొత్తగూడెం థెర్మల్ పవర్‌స్టేషన్, పాల్వంచవారిపేర్న క్రాస్‌చేసినడిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను.

ఒక్కొక్క గనినుండి రవాణా చేయుటకు పూర్తి దూరమునకు అన్ని ఖర్చులు కలుపుకొని మెట్రిక్‌టన్ను ఒకటికి రేటు తెలియ వర్చవలెను.

రేటును 'మెట్రిక్' టన్ను ఒకటికి ఒకకిలోమీటరుకు.....' అనే విధానంలో ఇతరవస్తువులను ఏరిపారవేయుట, లారీలో/ ట్రిప్పర్లు లోడ్‌చేయుట, కొత్తగూడెం థెర్మల్‌పవర్‌స్టేషన్ వద్దకు రవాణా చేయుట, అచ్చట దానిని అన్‌లోడ్‌చేయుట మరియు 50 ఎంఎం కంటె హెచ్చు ప్రమాణంలో ఉన్న బొగ్గుకణికలను 50 ఎంఎంకు తక్కువ ప్రమాణమునకు పగులగొట్టుట వగైరాలకుచేర్చి రేట్లుతెలియపర్చవలెను. 50ఎంఎం ప్రమాణముంటే హెచ్చుప్రమాణంలోనున్న బొగ్గుఉన్నట్లయితే దానిని వేర్పర్చి దరిమిలా దానికి ఎట్టివార్ధీలుచెల్లించబడవు. ఈ విషయములో స్టేటు ఇంజినీరు నిర్ణయమే తుదినిర్ణయము.

కాంట్రాక్టు కాలపరిమితి సుమారు 20 రోజులు. కంట్రాక్టర్లు రోజుకు 1000 మె. టన్నులకు తగ్గకుండా రవాణా చేయవలసి ఉండును.

బొగ్గును లోడింగ్‌పాయింటువద్ద మరియు అన్‌లోడింగ్ పాయింటు వద్ద తూకంవేయబడును. రవాణాలో బొగ్గుకు ఏ విధమైన తరుగు ఏర్పడిన దాని విలువను మరియు సెంటేజిని కంట్రాక్టరు ఖాతాలో మినహాయించబడును. బొగ్గును కొత్తగూడెం థెర్మల్ పవర్‌స్టేషన్ 'బి' స్టేషన్ కోల్‌యార్డులో డివిజనల్ ఇంజినీరు లేక వారు నియమించిన అధికారి సూచించు ప్రదేశములో అన్‌లోడ్ చేయవలెను.

రవాణా చేయుటలో జాప్యము జరిగిన యెడల, అట్టి రవాణా తగ్గుదలకు మొత్తము విలువ నుండి వారమునకు ½ శాతం చొప్పున గరిష్ట ప్రమాణము 5 శాతం వరకు పెనాల్టి విధించబడును.

విజయము పొందిన టెండరరు చెల్లించిన ధరావతు మొత్తమును సెక్యూరిటి డిపాజిటు క్రింద జమచేసుకొనబడును. విజయము పొందిన టెండరరు కె2 అగ్రిమెంటును బొగ్గురవాణా నిమిత్తము ఈ క్రింది సంతకపుదారునితో చేసుకొనవలెను.

ఏ కారణము చెప్పకుండా, ఎట్టి నోటీసు లేకుండా, కాంట్రాక్టును రద్దుపరిచేఅధికారము ఈ క్రింది సంతకపుదారునికి ఉండును.

టెండరరు పూర్తి వివరములలో కూడిన తన ఆఫరును సాధారణ తెల్లకాగితముపై— మూడుకాపీల చొప్పున ఒక్కొక్కదానికి వేర్వేరుగా సీలువేసిన కవరు యందుంచి, పైకవరు మీద "వివిధ గనుల నుండి బొగ్గును కొత్తగూడెం థెర్మల్ పవర్‌స్టేషన్‌కు రవాణా చేయుటకు టెండరు, "ధరావతు నిమిత్తము డిపి నెం. . . . జతపర్చబడినది" అని స్పష్టంగా వ్రాసి, దాఖలు పర్చవలెను.

పై తెలిపిన విధంగా కవరు పైన వ్రాయకుండా దాఖలు చేసిన టెండర్లు నిరాకరించబడును.

ఫోన్ : 43
టెలిగ్రామ్స్ : THERMPOWER
palouch

తే. కృష్ణమూర్తి,
స్టేషన్ సూపరింటెండెంట్,
కొత్తగూడెం థెర్మల్ పవర్ స్టేషన్

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

Form STU స్కీం నెం 42/73

[1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలలోని 315 వ నిబంధన]

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతముగాను, చౌకగాను పొదుపుగాను, క్రమ పద్ధతిలోనూ రోడ్డురవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది 1వ షెడ్యూలులోని ప్రాంతము/మార్గములకు సంబంధించిన రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయములోనున్నది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి, 1939, మోటారు వాహనముల చట్టంలోని 68—సి సెక్షన్ క్రింద ప్రజల యెరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది.

### షెడ్యూల్—1

1. ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము — గుంటూరు — చీలకలూరిపేట తేక మార్గము.

### షెడ్యూలు—2

| | | |
|---|---|---|
| 1. | మార్గం (బయలుదేరు స్థలం, గమ్య స్థానం — మార్గములోని ముఖ్యస్టేషనులు మార్గం దూరం.) | గుంటూరు — చీలకలూరిపేట (వయా) పేరంగిపురం, కొండపిడు, చిరుమామిళ్ళ, తూబాడు, నాదెండ్ల (64 కి. మీ) |
| 2. | టవున్ సర్వీసా లేక మఫిషియల్‌సర్వీసా? మఫిషియల్ సర్వీసు అయినట్లయితే, ఆర్డినరీ సర్వీసా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసా తెలుపుము. | మఫిషియల్ సర్వీసు — స్టేజి క్యారేజి—ఆర్డినరీ |
| 3. | ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా తొలగించి రోడ్డు రవాణా సంస్థ నిర్వహించదలచిన స్టేజి క్యారేజీల సంఖ్య. (ఎ) ఛైపు (బి) కెపాసిటి | ఈ క్రింది 'గమనిక'లో తెలిపినవ్యక్తులమినహా ఇతరులను పూర్తిగా తొలగించి 1 బస్ నడుపుటకు ఉద్దేశించబడినది. సెలూను. 31 నుండి 54 సీటింగ్ కెపాసిటీ. |
| 4. | ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించదలచిన ట్రిప్పుల సంఖ్య. | ఈ క్రింది గమనికలో తెలిపిన పరిమితికి మినహా ఇతర వ్యక్తులను పూర్తిగా తొలగించి 3 రవుండ్ ట్రిప్‌లను నడపదలచి ఉన్నది |
| 5. | బండ్లు ఏ యే వేళలో నడుపదలచినది. | రాక పోకల వేళలు ఈ క్రింద ఇవ్వబడినవి |
| 6. | సర్వీసుల క్రమ నిర్వహణకు, ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడు బస్సుల సంఖ్య.. | షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తము బస్సుల సంఖ్యలో 12½ శాతం రిజర్వులో ఉంచబడును. |
| 7. | బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్స్‌కు మరామతులకు చేయదలచిన ఏర్పాట్లు. | ప్రస్తుతం ఉన్న మరియు ఎ పి ఎస్ ఆర్ టి సి క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిల్పుటకు, మెయింటెనెన్స్‌కు, రిపేర్లకు వసతులు ఉండగలవు. |
| 8. | ప్రయాణికుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు. | ముఖ్య కూడలి ప్రాంతములలో బస్ స్టేషనులు మరియు హాల్ట్ షెల్టర్లు నిర్మించబడును. అదనముగా వేసవి కాలములో ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును. |
| 9. | మార్గంలో గల స్టాండులు, హాల్టులందు బస్సుల రాకపోకల తెలియపరచు ఏర్పాట్లు. | బస్సు స్టేషనులు నిర్మించబడేముఖ్యకూడలి ప్రాంతములలో బస్‌ల రాక పోకలు తెలిపే బోర్డులు ఉంచబడును. |
| 10. | ప్రయాణికులతో పాటు సరకులను కూడా అనుమతించెదరా ? | ప్రయాణికులు, వారి స్వంతలగేజితోపాటు వార్తాపత్రికల పార్శెళ్ళు, మనుష్యులవెంట రానటువంటి పార్శెళ్ళు, పోస్టల్ మెయిల్ సంచులు అనుమతించబడును. |
| 11. | రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారము. | — |

స్టేషన్ : ముషీరాబాద్
హైదరాబాద్—20
తేది : 2—4—1973

[సం.] ఎం. ఆర్. బాజి,
హోదా : జనరల్ మేనేజరు.
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (రాష్ట్ర రవాణా సంస్థ)

గమనిక :- ఈ పథకము వర్తించనివి :— ఇతర రాష్ట్ర రవాణా సంస్థలు, ప్రమత్తవున్న, లేక ఉద్దేశించిన రూటులో 8 కి. మీ. కు మించని దూరమునకు టవున్ సర్వీసులకు లేక మఫిషియల్ సర్వీసులకు స్టేజి క్యారేజ్ పర్మిట్లు కలిగియున్నవారు.

### స్కీం నెం 42/73 కు అనుబంధము

గుంటూరు నుండి చిలకలూరిపేట (వయా) పేరంగిపురం, కొండపిడు చిరుమామిళ్ళ, తూబాడు, నాదెండ్ల

| స్టేజి | వేళలు | | |
|---|---|---|---|
| | గం.ని. | గం.ని. | గం.ని. |
| గుంటూరు | 5—45 | 11—15 | 16—30 |
| పలాస | 7—00 | 12—30 | 17—45 |
| | 7—10 | 12—40 | 17—55 |
| చింకలూరిపేట | 8—00 | 13—30 | 18—45 |
| | 8—30 | 13—45 | 19—15 |
| పలాస | 9—20 | 14—35 | 20—05 |
| | 9—30 | 14—45 | 20—15 |
| గుంటూరు | 10—45 | 16—00 | 21—00



దేశోద్ధారకుని పద్దంతి సభలో వేదికపై ఆసీనులైనవారు (వరుసగా) శ్రీయుతులు పి. వి. ఆర్. శర్మ (ఆంధ్రపత్రిక ప్రతినిధి), ప్రధానన్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే, మాజీ మంత్రులు టి. అంజయ్య, పురుషోత్తమరెడ్డి, నూకల రామచంద్రారెడ్డిగార్లు.



హైదరాబాదు ఆంధ్రపత్రిక కార్యాలయంలో జరిగిన దేశోద్ధారకుని 35 వ పుణ్యవర్ధంతి సభలో ప్రసంగిస్తున్న శాసనసభ సభాపతి శ్రీ పీడతల రంగారెడ్డిగారు

# కావేరి జలాల తగాదాను ప్రధానమంత్రి తీర్పుకు నివేదించడానికి రహస్య ఒప్పందం

## మైసూరు మాజీ ముఖ్యమంత్రి వెల్లడి

బెంగుళూరు, ఏప్రిల్ 16 : కావేరి నదీ జలాల వివాదాన్ని ప్రధానమంత్రి పరిష్కర్తృత్వానికి నివేదించడానికి మైసూరు, తమిళనాడు, కేరళ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య రహస్య ఒప్పందం ఏదో కుదిరినట్లు తనకు అనుమానంగా ఉన్నదని మైసూరు మాజీముఖ్యమంత్రి, మైసూరు సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన శ్రీ వీరేంద్ర పాటిల్ నేడిక్కడ చెప్పారు.

"ఈ అనుమానం ఉండటం చేత కావేరి నదీజలాల వివాదానికి సంబంధించిన విషయాలను గురించి దర్యాప్తు జరిపిన సంఘం నివేదికను శాసన సభ ముందు ఉంచి చర్చజరపాలని ఆయన కోరారు.

ఇలా చేయడం ప్రభుత్వానికి చిరాకుగా వుంటే కనీసం ముఖ్యమంత్రి అన్ని రాజకీయ పార్టీల నాయకులను సమావేశ పరచి, వారికి సంగతులు సందర్భాలు వివరించి ఆ తర్వాతనే కేంద్రప్రభుత్వంతో చర్చలు జరపాలని శ్రీ వీరేంద్రపాటిల్ కోరారు.

"కావేరినది ఏ ఒక్క పార్టీ, లేదా వ్యక్తి సొత్తుగాదు. రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చే ముందు, శాసన సభలో చర్చ జరపాలి. 1924 ఒప్పందానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుండనవసరం లేదనీ నేను వాదిస్తూ వచ్చాను. ఆ ఒప్పందానికి కట్టుబడి వుంటామని లిఖితపూర్వకమైన హామీనీయ్యడానికి నేను నిరాకరించినందువల్లనే చర్చలు భగ్నమైనాయి" అని శ్రీ పాటిల్ చెప్పారు. ఇరిగేషన్ కేంద్రప్రభుత్వ వ్యవహారంగా ఉండాలనే వ్యక్తిగతపార్టీ సూచనను తాను వ్యతిరేకిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

---:o:---

## రాంచీ దగ్గర కాల్పులు: ముగ్గురికి గాయాలు

రాంచి, ఏప్రిల్ 16 : రాంచి పరిసరాలలో గల తంతి సిల్వాయ్ వద్ద త్రాడులు తయారు చేసే ఫ్యాక్టరీకి విదేయులయిన పని వారు హాజరు కాకుండా సమ్మె చేస్తున్నవారు ఆటకాయించారు. గుంపు రాళ్లు రువ్వింది. ఈ సందర్భంలో పోలీసులు జరిపిన కాల్పులలో ముగ్గురు గాయపడినారు.

ఇంజనీరింగ్ మజ్దూర్ సభ అధ్యక్షుడు, శాసనసభ్యుడు శ్రీ నూరజనారాయణసింగ్‌ను ఫ్యాక్టరీ గేటువద్ద నిరాహారదీక్ష సాగిస్తుండగా అరెస్టు చేశారు. మరొక యిద్దరిని కూడా అరెస్టు చేశారు.

విదేయులయిన పనివారు పనికి హాజరు కావడానికి నిస్సహాయంగా సమ్మె చేస్తున్నవారు వారిని రాళ్లతో తరిమారని, జోక్యం కలుగచేసుకున్న పోలీసులపై కూడా దాడి చేశారని తెలుస్తున్నది.

తొమ్మిదిమంది పోలీసు కానిస్టేబిళ్లకు, ఒక ఆసిస్టెంటు సబ్‌ఇన్స్పెక్టరుకు గాయాలయినాయి. లాఠీచార్జి విఫలం కాగా కాల్పులు జరిగాయి.

## తేజసింగ్‌కు లోక్‌సభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: ఇటీవల మరణించిన లోక్‌సభ సభ్యుడు స్వర్గీయ తేజసింగ్ (స్వతంత్ర)కు నిన్న లోక్‌సభ శ్రద్ధాంజలి ఘటించింది. సంకూర్ నియోజకవర్గం నుండి ఎన్నికైన తేజసింగ్ గత గురువారం సభా కార్యక్రమాలలో పాల్గొంటున్న సమయంలో మరణించారు.

సభాపతి శ్రీ ధిల్లాన్, ప్రధాని శ్రీమతి గాంధి, ప్రతిపక్ష నాయకులు స్వర్గీయ సభ్యుని స్తుతిస్తూ ప్రసంగించారు. సభ్యులు రెండు నిముషాలు మౌనంగా నిల్చున్నారు.

## ప్రభావతీదేవికి రాష్ట్రపతి గిరి జోహార్లు

బెంగుళూరు, ఏప్రిల్ 16 : సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయన్ సతిమణి శ్రీమతి ప్రభావతీదేవి మృతికి సంతాపంతెలియజేస్తూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఒక సందేశం పంపారు.

ప్రభావతీదేవి ప్రముఖ సంఘ సేవకురాలని, పెక్కు మహత్తర ఆశయాల కోసం ఆమె పాటుపడ్డారని ఆమె మృతివల్ల దేశం నిజలయిన ఒక దేశభక్తురాలిని కోల్పోయినదని రాష్ట్రపతి పేర్కొన్నారు.

## శ్రీ రంగా జోహార్లు

విజయవాడ, ఏప్రిల్ 16 : శ్రీ ఎన్. జి.రంగా శ్రీ జయప్రకాశ్‌నారాయన్‌కు ఒక సంతాపసందేశంపంపుతూ ప్రభావతీదేవి మృతితో దేశం నిజలయిన గాంధేయవాదిని కోల్పోయినదని అన్నారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయన్ మార్క్సిజాన్ని వదలి గాంధేయవాదాన్ని చేబట్టడానికి శ్రీమతి ప్రభావతీదేవియే కారణమని ఆయన చెప్పారు.

# ఆలీఘర్ యూనివర్శిటీ త్వరలో తిరిగి ప్రారంభం: కేంద్ర మంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: ఆలీఘర్ ముస్లిం విశ్వ విద్యాలయం అధికారులు ఏప్రిల్ 5 మంది మూసివేయబడిన అన్ని విభాగాలను "సాధ్యమైనంత త్వరలో" తిరిగి ప్రారంభించడానికి చర్యలు గైకొనగలరని ఆశిస్తున్నామని, విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడు లోక్ సభలో చెప్పారు.

విశ్వ విద్యాలయం మూసివేతపై శ్రీ సమర్ గుహ ప్రభృతులు దాఖలు చేసిన సావధాన తీర్మానానికి సమాధానంగా ఒక ప్రకటన చేస్తూ, విశ్వ విద్యాలయాన్ని సాధ్యమైనంత త్వరలో తిరిగి తెరవడానికి చర్యలు గైకొనాలని విశ్వ విద్యాలయ కార్యనిర్వాహక మండలి ఏప్రిల్ 7వ తేదీన చేసిన నిర్ణయాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. విశ్వ విద్యాలయం ఆవరణలో క్రమ శిక్షణ రాపాడడానికి ఉపాధ్యక్షుడు గైకొనే నిర్ణయాలన్నింటిని ప్రభుత్వం లుకముందుకూడా పూర్తిగా బలపర్చగలదని ఆయన తెలియజేశారు.

అల్లర్లు సృష్టించేవారిపై గైకొనదగు క్రమశిక్షణ చర్యలపై సలహా యివ్వడానికి ఏప్రిల్ 7వ తేదీన కార్యనిర్వాహక మండలి నియమించిన సంఘం ఈ విషయంలో చెప్పకోదగ్గంత అత్యవసర చర్యలు గైకొనగలదని, క్రమశిక్షణను భంగం కలిగించేవారిని ఏకకుట్టి చేయాలనిరూలు వారు కోరుతున్నారని ఆయన వివరించారు.

కొందరు విద్యార్థులు అక్రమంగా ప్రవర్తించి వందున అందరు విద్యార్థులు బాధపడరాదన్న సభ్యుల భావాల తో విశ్వవిద్యాలయానికి లోనివారు లుక్కడివారు ఏకీభవిస్తారని తాము విశ్వసిస్తున్నామని ఆయన అన్నారు.

శ్రీయుతులు బి. ఆర్. శుక్లా, బిభూతి మిశ్రా(కాం)మవులానాఇషాక్ సంభాతి(మితవాద కమ్యూనిస్టు పార్టీ), రాజా కన్వర్(స్వ) కూడా సావధాన తీర్మానంపై సంతకాలు చేశారు.

# గోదావరి బరాజ్ సత్వర నిర్మాణం

## తూర్పుగోదావరిజిల్లా పరిషత్ విజ్ఞప్తి

కాకినాడ, ఏప్రిల్ 16 : తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సమావేశం శ్రీ ఎన్. బి. పి.కె. సత్యనారాయణరావు అధ్యక్షతన ఈ నెల 13వ జరిగింది. సవరించిన బడ్జెట్‌ను, 1973–74 బడ్జెట్ అంచనాలను సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు. బడ్జెట్‌లో 90 లక్షలు మిగులున్నది.

గోదావరి ఆనకట్టకు గండ్లు పడినప్పట్నుంచీ గోదావరిబరాజ్ నిర్మాణాన్ని శీఘ్రగతిని పూర్తి చేయవలసిందిగా కోరేందుకు ఒక ప్రతినిధివర్గాన్ని గవర్నర్ సలహాదారు అయిన శ్రీ నరీన్ దగ్గరకు పంపించాలని కూడా పరిషత్ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆంధ్రుల కోర్కెలను ప్రజాస్వామ్య పద్ధతిలో పరిశీలించి వెంటనే రాష్ట్రాన్ని ఏలజించవలసిందిగా కేంద్రప్రభుత్వానికి పరిషత్ విజ్ఞప్తి చేసింది. ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులు బాసిన అమర వీరులకు జోహార్లు అర్పించింది.

బడ్జెట్‌లో రాండి రు. 3405800 గా చూపించారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమం మూలంగా చాలా మొత్తాలు గత ఏడాది ఖర్చు పెట్టనందువల్ల వాటిని ఈ ఏడాది కార్యక్రమాలకు బదలాయించారు.

నత్యవ దుర్భిక్ష నివారణ పనులకు, రోడ్డు పనులకు రూ 39 లక్షలు కేటాయించారు. గత ఏడాది 36 లక్షలు కేటాయించారు. గ్రామీణ త్రాగునీటిసరఫరా పథకాలకు గత ఏడాది నాలుగు లక్షల రూపాయలను, ఈ ఏడాది ఏడున్నర లక్షల రూపాయలను కేటాయించారు. చిన్నతరహా నీటిపారుదల పథకాలకు గత ఏడాది ఒక లక్ష రూపాయలను ఈ ఏడాది మూడు లక్షల రూపాయలను మంజూరు చేశారు. పోలీసులకు రూ 35 వేలు, రైతు శిక్షణ కేంద్రానికి రూ. 12000, కారిబాటు పంతెనలకు రూ 50 వేలు. బస్సుషెల్టర్లకు రూ 12500 పాఠశాలల భవన నిర్మాణానికి ఒక లక్ష రూపాయలు, ఏజన్సీసమితులలో టీచర్లకోసం ఇండ్ల నిర్మాణానికి రూ 60 వేలు, రెండు బాలికోన్నత పాఠశాలల్లో ఆడిటోరియంల నిర్మాణానికి రూ 40 వేలు కేటాయించారు. షెడ్యూల్డు కులాలకు బడ్జెట్ మొత్తంలో 15 శాతాన్ని (160860), మహిళాసంక్షేమానికి అయిదు శాతాన్ని (78620), షెడ్యూల్డు జాతులకు మూడు శాతాన్ని (రూ 32178) కేటాయించారు.

పరిషత్ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు మాట్లాడుతూ హరిజనవాడల్లో పాఠశాలలు అగ్నిప్రమాదాలకు గురికాకుండా వివరించడానికి పాఠశాల భవనాలను సిమెంటు కాంక్రీటుతో నిర్మింపడం అవసరమని సూచించారు. పరిషత్ కార్యదర్శి శ్రీ వెబాస్టియన్ రాజ బడ్జెట్‌ను గురించి వివరించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కె. వి. సుబ్బారావు సామర్లకోట చక్కెర మిల్లు ప్రాంతంలో వాలుగు రోడ్లు పిఠాపురం మిల్లు ప్రాంతంలో రెండు రోడ్లు, తుని మిల్లు ప్రాంతంలో ఒక రోడ్డు, చెల్లూరు మిల్లు ప్రాంతంలో 8 రోడ్లకు సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని లేదా బేసరతు సమైక్య రాష్ట్రాన్ని కోరుతూ పరిషత్ తీర్మానించాలని శాసనసభ్యుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు కోరారు. గోదావరి ఆనకట్ట స్థితి గురించి ప్రతి ఒక్కరూ అందోళన చెందుతున్నారని, దానికేమయినా ప్రమాదం సంభవిస్తే తూర్పు, పశ్చిమ డెల్టాల రైతులు ఘోరంగా దెబ్బతినగలరని ఆయన హెచ్చరించారు. అందుచేత బరాజ్ నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయడం కోసం శ్రీ నరీన్ దగ్గరకు రాయబారం పంపాలని ఆయన సూచించారు.

## తమిళనాడు ప్రభుత్వానికి రాష్ట్ర జైనమహాసభ విజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్ 16 : మద్రాసులోని జైన మందిరం సమీపాన కబేళా నిర్మించే సంకల్పం విరమించవలసిందని తమిళనాడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ నిన్న యిక్కడ బహిరంగసభలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

మహావీర జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జైన మహాసభ ఈ సభను ఏర్పాటు చేసింది.

# కాఫీవాణిజ్యం: వర్ధమాన దేశాలతో అమెరికా ఘర్షణ ప్రారంభం

లండన్, ఏప్రిల్ 16: లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలో కాఫీతోటలు పెంచే ప్రాంతాలు ధరల విషయంలో దశాబ్దంగా యిస్తున్న మద్దతును నిల్చివేయడానికి అన్ని దేశాలు నిర్ణయించు కొనడంతో అమెరికా వర్ధమాన దేశాల మధ్య "కాఫీయుద్ధం" ప్రారంభం కాగల అవకాశాలు విస్తృతమయ్యాయి.

కాఫీవాణిజ్యంకు సంబంధించి 10 సంవత్సరాల క్రిందట జరిగిన అంతర్జాతీయ ఒప్పందం అధికారాలు రద్దు పర్చడానికి అమెరికా, తదితర పారిశ్రామిక దేశాల మద్దతుతో ప్రతిపాదించబడిన తీర్మానాన్నిఒప్పందం మండలి మొన్నరాత్రి ఆమోదించింది.

కాఫీ ఎగుమతి చేసే దేశాల నుంచి మిగులు కాఫీని కొనగోలుచేసి, ప్రస్తుతం గల అధిక ధరలను తగ్గించకుండా దానిని అమ్మడానికి వీలుగా మార్కెట్ నుంచి దానిని దూరంగా వుంచడానికి గాను స్వంత మార్కెటింగ్ సంస్థను ఏర్పాటు చేసుకోవాలని తాము నిర్ణయించు కున్నామని కాఫీని ఉత్పత్తి చేసే దేశాలు తెలియ జేశాయి.

"మాకు మరో మార్గం లేదు"అని దక్షిణ అమెరికాకు చెందిన ఒక ప్రధానదేశం అధికార ప్రతినిధి తెలిపారు.

అలాంటి చర్య గైకొన్నట్లయితే ధరల మద్దతు యంత్రాంగంతో కొత్త ఒప్పందం కుదుర్చుకోవడానికి సంప్రతింపులు జరిపే అవకాశాలు తగ్గిపోతాయని కాఫీ ఉత్పత్తి చేసే దేశాలను అమెరికా హెచ్చరించింది.

వర్ధమాన దేశాలను అమెరికా బెదిరించి లొంగదీసుకొనజూస్తున్నదని దక్షిణ అమెరికా దేశాల ప్రతినిధులు ఆరోపించారు.

## జైలు గోడలకు తలకొట్టుకుని ఖయిదీ ఆత్మహత్య

హైదరాబాదు, ఏప్రిల్ 16 : పోలీసుల కుమార్తె హత్య సందర్భంలో అరెస్టు కావింపబడిన విల్సన్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.

రోడ్డు రవాణా సంస్థవారి కరీంనగర్ బస్సు డిపోలో విల్సన్ క్లీనర్‌గా పని చేస్తున్నాడు. కుటుంబ తగాదాల కారణంగా విల్సన్ మంజూరాబాద్ వెళ్లాడు. అక్కడ అన్నగారు, ఆయన కుటుంబంనివసిస్తున్నారు. సోదరుని భార్య, వారి ఏడు సంవత్సరాల వయసు గల కుమార్తెనుచిదిస్తుండేగా, విల్సన్ వారిపై దాడి చేశాడు. అన్నకుమార్తె గాయాల వల్ల మరణించింది. విల్సన్ అక్కడనుంచి పరారీ అయ్యాడు. తరువాత అతనినిపట్టుకునిఅరెస్టు చేశారు.

కరీంనగర్ జైలులో ఉంచారు. అతనికి అకస్మాత్తుగా పిరి ఆడే తం వచ్చి జైలు గోడకు తలబాదుతో కొట్టుకున్నాడు. తీవ్రముగా గాయాలయినాయి.





# స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ తిరుపతిలో శాఖ తెరిస్తే ఏం జరుగుతుంది?

యాత్రికులకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి ముఖ్యమైన పారిశ్రామిక కేంద్రంగా కూడా మారుతుంది. చిత్తూరు, కడప, నెల్లూరు, అనంతపురం జిల్లాలలో కొత్తగా పరిశ్రమలు స్థాపించ దలచేవారికి, పెట్టుబడికోసం, ఆర్థిక సహాయం లభిస్తుంది. తిరుపతిలో మేము మొక కొత్త శాఖను సరిగ్గా ఈ కారణం వల్లనే తెరిచాము.

ఈ శాఖ తెరవడంతో, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ తన వికేంద్రీకరణ కార్యక్రమాన్ని మరో అడుగు ముందుకు తీసుకు వెళ్లింది. త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో, ఇంకా ఎన్నో శాఖలు ఎర్పడ బోతున్నాయి. వాటిలో మొదట ఉన్నది వరంగల్.

మా తిరుపతి శాఖ నుంచి, కరుగు పొరుగు జిల్లాలలో పారిశ్రామికాభివృద్ధి చురుగ్గా సాగటానికి తగు ద్రవ్య సహాయం లభిస్తుంది. పరుకుల తయారీ, విలువచేయటం, వాణ్యపరచటం, గనులు తవ్వేపని, సరకుల రవాణా మరమ్మత్తులు, సర్వీసింగు మొదలైన అనేక కార్యకలాపాలకు ఈ కార్పొరేషను ధన సహాయం వర్తిస్తుంది.

నిజానికి యీ కార్పొరేషన్, 1972–73లో 417 పారిశ్రామిక విభాగాలకు ద్రవ్య సహాయం చేసింది. ఇలా ఇచ్చిన మొత్తం 7 కోట్లరూపాయలు. యీ ఏడు ఈ ఆర్థిక సహాయం రెట్టింపు చేయాలని కార్పొరేషన్ ఆశిస్తున్నది.

అచరణలో యీ కార్పొరేషను సహాయం ఎలా ఉంటుందో తెలుసుకోండి.

* వెనక బడిన ప్రాంతాలలో పరిశ్రమలకు సులభమైన అప్పులు
* చిన్నరకం పరిశ్రమలకు తక్కువ వడ్డీ ఋణాలు
* విదేశ మారకం ఋణాలతో సహా స్థిరాస్తులకు ద్రవ్య సహాయం
* భారత దేశంలో కొనే యంత్రాల ఖరీదు వాయిదా చెల్లింపుకు హామీ
* ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమనెలకొల్పే వారికెవరికైనా పదే, పెట్టుబడి విషయంలో అండర్ రైటింగ్ పూచీ కత్తు

ఉచిత కరపత్రానికి, మేము మీకు తోడ్పడే పద్ధతి కోసమూ వ్రాయండి.

ఆంధ్రప్రదేశ్‌ని, పారిశ్రామికంగా ప్రగతి పథాన నడిపిస్తున్నది

APSFINC

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

5-9-194 చిరాగ్ అలీ లేన్, హైదరాబాద్-500001
30-15-67, రామ నాథమ్, విశాఖపట్టణం-530004
543, బాలాజీ కాంప్లెక్స్, తిరుపతి-515502

KIRON-898-B

## గంటల పంచాంగం

శ్రీప్రమాదినామ సం. చైత్ర శుద్ధ పూర్ణిమ

1973 వ సం. ఏప్రిల్ 17 మంగళవారం. సూర్య: శు. పూర్ణిమ: రా. 7.20, చిత్ర: రా. 12.39, వర్జ్యం: ఉ. 7.34 మొదలు 9.16 వరకు.

1973 వ సం. ఏప్రిల్ 18 బుధవారం. సూర్య: బ. పాడ్యమి: రా. 8.42, స్వాతి: రా. 2.42, వర్జ్యం: ఉ. 6.44 మొదలు 8.28 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

# ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకుటకి
పరాయణతమం పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్రమాదినామ సం. చైత్ర శుద్ధ పూర్ణిమ
మంగళవారం

## వెనుకబడటంలో పోటీ

—:o:—

శనివారంనాడు బెంగుళూరులో మాట్లాడుతూ ప్రణాళిక మంత్రి శ్రీ డి. పి. ధార్ ఇప్పుడు ఉన్న పెద్ద రాష్ట్రాలని విభజించి ఆర్థిక, సాంఘికాభివృద్ధిని మెరుగుపరచవచ్చుననుకొనటం పొరపాటన్నారు. బెంగుళూరులోని "ఆర్థిక,సాంఘిక పరిణామాల సంస్థ" వారు జిల్లా ప్రణాళికాధికారులకోసం నెలకొల్పిన ఒక శిక్షణ పథకాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ ధార్ ఈ మాటలు అన్నారు. ఆంధ్రోద్యమాన్ని మనస్సులో ఉంచుకొని ఆయన ఈ విధంగా మాట్లాడిఉండవచ్చు. అందుబాటులో ఉండే అవకాశాలని అందరూ ఉమ్మడిగా వినియోగించుకొని అతివేగంగా అభివృద్ధిని సాధించటానికి బదులు వాటిని క్షీణింపచెయ్యటం సరికాదని శ్రీ ధార్ అన్నారు. "రాజకీయపు విల్లలని సంకుచితంచేసి మన వెనుకబడిన ప్రాంతాలని, సంఘంలో వెనుకబడ ఉన్న వర్గాలని ముందుకు తీసుకురాలే"మని ఆయన అన్నారు.

శ్రీ ధార్ ఆంధ్రోద్యమాన్ని ఉద్దేశ్యించి ఈ విధంగా మాట్లాడినట్లయితే ఆయన వాదాలు మామూలు మనుష్యులకి సరిగ్గా అర్థంకాకపోయే అవకాశం ఉంది. తమ ఈ ప్రసంగంలో శ్రీ ధార్, ఎందరిలోనో తాము జీవించే జిల్లాకి వెనుకబడటం యొక్క ప్రమాణాన్నిటినీ పర్తింప చెయ్యటానికి, "పోటీ పడే ధోరణి"బాగా బయటపడిపోయేదశ వచ్చిందన్నారు. భారతదేశంలో కొంతకాలంగా ఎన్నో రాష్ట్రాలు ఉంటున్నాయి. పాత వాటిని విభజించి కొత్తరాష్ట్రాలని సృష్టించటం కూడా జరుగుతూ వచ్చింది. పరిపాలన సౌకర్యంకోసం, భాషల వలన వచ్చే ఇబ్బందులని తప్పించుకొనటానికి కొత్త రాష్ట్రాలు వచ్చాయి. పంజాబ్ విభజన భాషవలన జరిగిందని కొందరు అంటారు. నిజానికి అది సిక్కు–హైందవుల విభేదాలని అనుసరించి జరిగినదని మరికొందరుఅంటారు. ఈ రెండు రాష్ట్రాలకి ఒకే రాజధాని ఉండి దానివిషయమై బాగా పేచీలు వచ్చాయి. ఇవి ఇంకా తీరిపోయినట్లు కన్పించవు. అయినప్పటికి నేడు భారతదేశంలో ఆదాయం ప్రకారం అగ్రస్థానాలని అక్రమిస్తున్న రాష్ట్రాలు పంజాబు, హర్యానాలే. భారతదేశంలోనే కాక ప్రపంచం అంతటాకూడా చిన్నవైనంత మాత్రాన కొన్ని దేశాలు ప్రగతి సాధించకపోలేదు. స్వీడన్, స్విట్జర్లాండ్, జపాన్ మొదలైన దేశాలు పెద్దదేశాలకి ఏవిధంగానూ తీసిపోవు.

వెనుకబడినట్లు చెప్పుకొనటంలో "పోటీ" గురించి శ్రీ ధార్ అన్నది గమనించతగినది. ఆంధ్రప్రదేశ్ నిర్మాణం జరిగిన కాలంలోనే ఒక ప్రాంతాన్ని అంతటిని వెనుకబడిన ప్రాంతంగా పరిగణించి అక్కడివారికి కొన్ని ప్రత్యేక సదుపాయాలు ఏర్పరచటం జరిగింది. ఈ ఏర్పాట్లు కొంతకాలంపాటు పడిచాయి. వాటి వలన తమకి ఎదురు చూసినంత లాభం కలుగలేదని తెలంగాణావారు అనుకుంటున్నట్లు 1969 ఉద్యమం, దాని పర్యవసానాల వలన స్పష్టంగా తెలిసిపోయింది. ఒక రాష్ట్రంలో ఇంచుమించు 66.6 శాతం వారికి తమ రాష్ట్రంలో ఒకప్రాంతంలో,అందులోనూ రాజధాని ఉన్న ప్రాంతంలో, కొన్ని ప్రాథమిక హక్కులులేకుండా చేసే ఈ ఏర్పాట్లపట్ల తీవ్రమైన వ్యతిరేకభావం ఆంధ్ర ప్రజలలో చెలరేగింది. అది ఇంతకిముందే చెలరేగకపోవటం ఆశ్చర్యకరమైన విషయం. జాతీయ భావాలలాగే ప్రాంతీయ భావాలుకూడా బలమైనవి. అవి ఎప్పుడు ఎంత బలంగా బయటపడతాయో చెప్పడంకష్టం. బయటపడినతరువాత న్యాయమైన పద్ధతులలో వాటిని సంతృప్తిపరచటానికి ప్రయత్నించకపోగా అణచివెయ్యటానికి పూనుకొని వెనుకబడి ఉన్నవారి పేర శుష్క వాదాలని పెంచటానికి ప్రయత్నించటం ఏ విధంగాను, ఎవరికీ ప్రయోజనకరంగా ఉండదు.

# దళిత జాతుల అభివృద్ధికి రాష్ట్ర విస్తీర్ణంతో సంబంధం ఉన్నదా?

పి. రాజరత్నారావు
[ ఎం. ఎల్. ఎ. ]

పెద్ద రాష్ట్రాలలో దళిత జాతుల ప్రజల అభివృద్ధికి వీలు ఉంటుందని కొందరు అంటున్నారు. చిన్న రాష్ట్రాలలో వీరి అభివృద్ధి వట్ల ప్రత్యేక చర్య శ్రద్ధ తీసుకొనటకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని మరికొందరు అంటున్నారు. దళిత జాతుల ప్రజల అభివృద్ధికి రాష్ట్రం యొక్క విస్తీర్ణంతో సంబంధం ఉన్నదా? అను విషయం చర్చనీయాంశం. అయితే రాగద్వేషాలు లేకుండా ఈ సమస్యను పరిశీలించు వ్యక్తులు అభిప్రాయాలు కన్పిస్తుచ్చడం చేతకాని వ్యక్తులు మాత్రమే వాస్తవ విషయాలను ప్రజల ముందు ఉంచగలరు.

దళిత జాతుల ప్రజలను స్థూలంగా షెడ్యూల్డ్ కులాలుగాను, షెడ్యూల్డు జాతులుగాను విభజించవచ్చును. షెడ్యూల్డ్ కులాలవారిని హరిజనులని, షెడ్యూల్డ్ జాతులవారిని గిరిజనులని పిలుస్తున్నారు. కొన్ని వేల ఏండ్ల నుండి హరిజనులు, గిరిజనులు సమాజంలో అట్టడుగున పడి ఉన్నట్టివారు. విద్యావిహీనులు, ఆర్థికంగా మొకబడి ఉన్నవారు, సాంఘికముగా పీడింపబడినవారు. అట్టివారిని ఉద్ధరించుటకు స్వాతంత్ర్యమునకు పూర్వం నుండియే కాంగ్రెస్ సంస్థ కృషి చేస్తూనే ఉంది. స్వరాజ్యం వచ్చిన తరువాత దళిత జాతుల ప్రజల అభివృద్ధికి కొన్ని ప్రత్యేక సదుపాయములు వారికి కలుగజేయబడినవి. ఆ రక్షణలు భారత రాజ్యాంగ చట్టములో పొందుపరచబడినవి. ఈ ప్రజలకు సంబంధించిన ప్రతినిధులైతే వీరి అభివృద్ధి వట్ల ప్రత్యేక శ్రద్ధ చూపగలరని అభిప్రాయముతో శాసనసభలోనూ, పార్లమెంటుకు సంబంధించిన ఎన్నికలలో వీరికి కొన్ని సీట్లు రిజర్వు చేయబడినవి. వీరికి మంచి చదువులు, మంచి ఉద్యోగాలు లభించిన ఎడల వీరు తమ హక్కుల కొరకు పోరాడగలరనుట నిస్సందేహం. అందుకని, కళాశాలలోనూ, యూనివర్శిటీలలోనూ, ఉద్యోగాలలోనూ కొన్ని సీట్లు వీరికి కేటాయించబడినవి. విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయములు ఏర్పాటు చేయబడుచున్నవి. స్కాలర్‌షిప్పులు శాంక్షన్ చేయబడుచున్నవి. గృహనిర్మాణాది సౌకర్యములు కల్పించబడుచున్నవి. అంతేకాక వీరికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయుటకుగాను ప్రత్యేక నిధులు సమకూర్చబడుచున్నవి.

ఇలాంటి రక్షణలు రాజ్యాంగ చట్టములో లిఖింపబడినందున రాష్ట్రాలు చిన్నవైనను, పెద్దవైనను అవి వీరికి లభిస్తాయి. ఎందుకంటే, భారత రాజ్యాంగ చట్టం అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుంది. అందువలన దళిత జాతుల ప్రజల అభివృద్ధి, వీరికి కలుగజేసిన ప్రత్యేక సదుపాయములను, తు. చ. తప్పకుండా అమలు చేయు అధికారులపైన తమ హక్కులకు భంగం కలిగించు ప్రయత్నాలను విఫలం చేసి, వాటి కొరకు నిరంతరం పోరాటం కొనసాగించే దళిత జాతుల ప్రజలమీద ఆధారపడి ఉంది.

ఈనాడు దేశాన్ని దళిత జాతుల ప్రజలను పీడిస్తున్న అస్పృశ్యత, ఈ జాతుల ప్రజల అభివృద్ధికి, ఇది ప్రతిబంధకముగా తయారైంది. జాతిసమైక్యతకు భంగం కలిగిస్తోంది. రాజ్యాంగంలోని 17వ ఆర్టికల్ ప్రకారము అస్పృశ్యత నివారణ ఎల్లై పెరుమాల్ నాయకత్వం క్రింద ఏర్పడిన అస్పృశ్యతా నివారణ సంఘం భారతదేశమంతటా పర్యటించింది. అన్ని రాష్ట్రాలలోనూ అస్పృశ్యత దారుణంగా పాటింపబడుతుందని, ఆ సంఘం తన రిపోర్టులో పేర్కొన్నది.

### ఉత్తరప్రదేశ్

ఉత్తరప్రదేశ్ చాలా పెద్ద రాష్ట్రం. అక్కడ కళాశాలలలోనూ, యూనివర్శిటీలలోనూ దళిత జాతుల విద్యార్థులకు ప్రత్యేక భోజన శాలలు ఉన్నట్లు ఆ సంఘం పేర్కొన్నది. రాజస్థాన్ రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల బాలురు బళ్ళకుండ నుండి నీరు తీసుకొనుటకు వీలులేదు. ఉపాధ్యాయుడుగాని స్వర్ణ హిందూబాలుడు గాని వారికి నీరు పోయవలసి ఉన్నది. మధ్యప్రదేశ్‌లో వివాహాలలో షెడ్యూల్డు కులాల వారు బంగారు కమ్మలను ధరించడం ఇతరులు నమ్మి అధికారులు అడ్డాన్సుగా యిచ్చునట్లుగా ప్రభుత్వముతో ఒప్పందము కుదుర్చుకొనా రని తెలియజేసిరి. విద్యాలయములలో పని చేయు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరులు వొకేషన్ పర్వీసుకు చెందిన వారు. కావున ఆ ఉపాధ్యాయ సోదరులకు మంజూరు చేసిన సమ్మె కాలమునకు ప్రభుత్వము వారిచ్చిన రక్షణలను ఎయిడెడ్ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయేతర సిబ్బందికి కూడా వర్తింప జేయుచు, ఒక నెల జీతము అడ్వాన్సు యిచ్చు ఉత్తర్వులను ప్రభుత్వము వారు వెంటనే జారీ చేయవలసి యున్నది. అట్లుకానియెడల ఎయిడెడ్ పాఠశాలలోని ఉద్యోగులు ఫిబ్రవరి, మార్చి నెల జీతములు లేక ఇబ్బందులకు గురియగుదురు. కావున ప్రభుత్వమువారు వెంటనే ఎట్టి కాలహరణము లేక మానవతా దృక్పథముతో ఉత్తర్వు లిచ్చి అమలు జరుపునట్లుగా చూడవలసినది.

కె. ఉమామహేశ్వరరావు, కార్యదర్శి,
ఆం.ప్ర. ఎయిడెడ్ పాఠశాలల
ఉపాధ్యాయుల సంఘం, గుంటూరు.

# పాఠకులలేఖలు

### విజ్ఞప్తి

ఆర్యా, "ఆదోని తాలూకా, తదితర ప్రాంతాలలో— ప్రాజెక్టు అధికార్లు విధించిన నీటి కోతవల్ల, అక్రమసాగువల్ల, తాత్కాలిక అనుమతి ఇవ్వడం వల్ల— తుంగభద్రా ప్రాజెక్టు క్రింద ఆరితడి భూముల్లో వేసిన వెనక్కాయ పైరు దాదాపు 20 వేల ఎకరములో— నీరు అందక ఎండిపోయింది. నష్టం కొన్ని లక్షల వరకు రైతాంగం భరించాల్సి వచ్చింది."

"అసలే కాలువల్లో నీరు తక్కువ, పైగా మామూలు ఇచ్చే నీటిలో పాతిక భాగం తక్కువ, ఇచ్చేటప్పుడు—1966వ సంవత్సరంలో రైతులు పెట్టుకొన్న దరఖాస్తులను, యీ సమయంలో ఎందుకోసం అంగీకరించినట్లు? అక్రమసాగుదార్లపై ముందు చర్యలు ఎందుకు తీసుకోలేదు? రసాయనిక ఎరువులు అధిక ధరలకు కొని, రెట్టింపు ధరలకు వెనక్కాయ విత్తనాలుకొని— పైరు వేసిన రైతాంగం గతి ఏం కావాలి? ఇప్పటికే అప్పుల పాలైన రైతాంగానికి యీ దెబ్బ — "మూలిగే నక్కపై తాటికాయ" పడ్డట్లయింది.

"గనుక ప్రభుత్వం భవిష్యత్‌లో ఇటువంటి అవతవకలు జరుగకుండాచేసి — సక్రమమైన సాగుకు సక్రమంగా నీరు అందించేలా తుం. భ. ప్రా. అధికార్లపై తగు చర్య తీసుకోవలసిందిగా ఆదోని తాలూకా రైతు సంఘం విజ్ఞప్తి చేస్తున్నది."

కన్నారి నీలకంఠప్ప.
కార్యదర్శి,
ఆదోని తాలూకా,
రైతుసంఘం.

### సూచనలు

ఆర్యా, ప్రత్యేకాంధ్ర రాష్ట్రము కొరకై గత 5 వర్షర మానములనుండి సోదర విద్యార్థి విద్యార్థినులు ఎనలేని త్యాగములు చేసి ఉద్యమము నడిపారు. ఇప్పుడు సమ్మె విరమించుట సంతోషదాయకము. ఒక సంవత్సరము చదువు వృథాకాకుండ కాపాడు కొన గల్గితిమి.

కాని రేపు ఇంటర్ పరీక్షలకు హాజరు కాబోవు విద్యార్థులు 1971 లో ఉపాధ్యాయుల సమ్మెవలన 1971 అక్టోబరులో కాలేజీలలో చేరారు. మరల 1972 అక్టోబరు నుండి ఉద్యమములో చేరారు. కనుక ఇంటర్ విద్యార్థులకు ఎక్కువ కాలము పోయినది. అసలే కోర్సు ఎక్కువ భారముగానున్నది. అందువలన తెలుగు, ఇంగ్లీషుల నుండి కొన్ని పాటములను తీసివేయవలయును. గ్రూపునుండి కొన్ని భాగములు తగ్గించి వచ్చే ఈ తక్కువ వ్యవధిలో కష్టపడి చదువుటకు వీలగును.

ఇక ప్రశ్న పత్రములలో తప్పులు పడకుండా చూడాలి. పైన్సు ప్రశ్న పత్రములలోని ప్రశ్నలలో ముఖ్యమైన పదములకు ప్రక్కన ఇంగ్లీషు పదములను ఇవ్వవలయును. ప్రాక్టికల్స్ త్వరగా పూర్తి చేయుటకు ఆయా కళాశాలల అధ్యాపకులనే ఉపయోగించవలసినదిగా కోరుచున్నాము. సమాధాన పత్రములను అతి త్వరగా దిద్దే పద్ధతులను చూడవలయును.

మా పై సూచనలను ఇంటర్ మీడియేట్ బోర్డువారు గుర్తించగలరనిప్రార్థిస్తున్నాము.

వి. నాగేంద్రరెడ్డి.
కె. గోపిరెడ్డి.
వి. అప్పిరెడ్డి.
ఎ. బసవ పున్నారెడ్డి.
అరండల్‌పేట— 16 వ లైను
1 వ క్రాసు రోడ్డు, గుంటూరు—2

### ఉదాసీన వైఖరి

ఆర్యా, ఎయిడెడ్ పాఠశాలల ఉద్యోగులు (ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరులు) మిగిలిన ప్రభుత్వ స్థానిక సంస్థల ఉద్యోగులతోపాటు ఆంధ్రోద్యమములో పాల్గొని సమ్మె చేసి యుండిరి. ఆ సమ్మె చేసి విరమించిన ఉపాధ్యాయులు—వారు సమ్మె చేసిన కాలమును వేసవిలో పని చేసి సమ్మె కాలమునకు ఎట్టి నష్టము లేకుండులాగున,మరియు ఒక నెల జీతము

### మనవి

లేఖలు వీలయినంత చిన్నవిగా రాసి పంపవలసినదిగా పాఠకులని కోరుతున్నాము. లేఖలలో ఇంగ్లీషు లిపి వాడవద్దని కూడా పాఠకులను కోరుతున్నాము. లేఖలు పంపేవారి పూర్తి చిరునామాలు లేనివి ప్రచురణకి పరిశీలింపబడవు. —సంపాదకుడు.

స్వరాజ్యభవనమ్ న్యూఢిల్లీలోని నెహ్రూ మెమోరియల్ ట్రస్టుకు అప్పగించడానికి సంబంధించిన పత్రాలపై, ఆ భవన్ కోర్టన్ ప్రధాని శ్రీమతి గాంధి, నెహ్రూ మెమోరియల్ ఫండ్ కార్యదర్శి డా. కరన్‌సింగ్, స్వరాజ్ భవన్‌లోని నిత్ర్‌జన్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఇన్‌చార్జి శ్రీమతి శాన్తా కుమారి భాన్ సంతకాలు చేసినప్పటి చిత్రం.

# మాఊరి సమస్యలు

### మట్టిరోడ్డు

(10 రూ.లు బహుమతి పొందినలేఖ)

మా గ్రామంలోను, చుట్టుప్రక్కల గ్రామాలలోనూ పంచాయతీ బోర్డువారు 4 సం.లుగా మట్టిరోడ్లే వేయిస్తున్నారు. వర్షంవస్తే రోడ్లు యధాప్రకారంగా తయారవుతున్నాయి. మట్టికోసం తవ్వినగుంటలో నీరు నిలిచి వాసనవేస్తూంటుంది.

పి. రమణరావు, శీతంపేట, పినపాక (పో) బూర్గంపాడు తా. ఖమ్మం జి.

### పురుషుల గ్రంథాలయం కావలెను

ఉన్నదియొక్క
గ్రంథాలయం బది యును
బాల రమణులకు!
చదువ వెడలవలయు
బహుదూరమ్ము!
కాన పురుషులకొక్క
పుస్తకాలయమ్ము
వలయు సత్వరముగ...
ఇది కర్నూలులోని ద్వారకానగరపు సమస్య.

జి. సత్యనారాయణప్రసాద్, కర్నూలు—2

### పాదుపు

మా గ్రామం "ఆదర్శ పొదుపు గ్రామం"గా గుర్తించబడింది. కోఆపరేటివ్ బాంక్ వారు కట్టించిన ధాన్యం మిల్లు పని చెయ్యటంలేదు దీనికి నెలకి రు. 250 చొప్పున కరెంటుకి కడుతున్నారు.

లంకిపెట్టి నరసింహమూర్తి, దిమిలి, యలమంచిలి తా. విశాఖ జి.

### నీరు – కరెంటు

మా జనాభా ఆయిదువేలు. నీరు పుష్కలంగా ఉంది. కరెంటు లేదు. ఉంటే నీటిని పైరుకి వాడవచ్చు.

ఎమ్. వి. ప్రసాదరావు, మైనంపాడు, వయా సంతలూరు, ఒంగోలు తాలూకా.

# దినఫలం

17-4-1973 మంగళవారం
ఈ సం 1895 చైత్రమాసం 27

### నూతన వ్యవహారాలకు

ఏప్రిల్ 17 మంగళవారం — రాత్రి గం. 7—20 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. 18 బుధవారం—మంచిది.

### ప్రయాణాలకు

ఏప్రిల్ 17 మంగళవారం రాత్రి గం. 7—20 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది నక్షత్రం మంచిదికాదు. ధ్వాంక్ష యోగం మంచిదికాదు. 18 బుధవారం తిథి మంచిది నక్షత్రం సామాన్యం ధూమ్ర యోగం మంచిదికాదు.

(వర్జ్యము, దుర్ముహూర్తమును గమనించవలెను.)

**మేషం** – భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభించగలవు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

**వృషభం:**– వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. కృత్తికా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

**మిథునం:**– వృత్తి వ్యాపారాల్లో పని అలా చనలు లాభదాయకంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకుంటారు. సోదరముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

**కర్కాటకం:**– మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకుంటారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. పునర్వసు నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం వాలా అవసరం.

**సింహం:**– అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

**కన్య:**– మీకు ముమ్ముందు ఉపయోగించగల వ్యక్తులను కల్సుకొంటారు. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. హస్తానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

**తులా:**– ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. మీ ప్రయత్నాలు లాభదాయకంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. చిత్తా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

**వృశ్చికం:**– కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. అనూరాధా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

**ధనుస్సు:**– వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. పంతానానికి సాధ్యపంతోషాలు లభిస్తాయి. మూలా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

**మకరం**– వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకున్నట్లుగా నెరవేరతాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు. శ్రవణ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

**కుంభం:**– ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. విద్యానైపుణ్యానికి రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ధనిష్ఠా నక్షత్ర జాతకులకుమాత్రం బాగుండదు.

**మీనం:**– కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. అవసరమైన వ్యయం జరుగుతుంది. ఉత్తరాభాద్రా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

— మహేష్.

# షరతులు లేని ఆంధ్రప్రదేశ్‌కు ఆంధ్ర నాయకులు సుముఖంగా వున్నారనడం హాస్యాస్పదం

## —శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రకటన

రాజమండ్రి, ఏప్రిల్ 16 : జై ఆంధ్ర ఫ్రంట్ అధ్యక్ష వర్గ సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఈ క్రింది ప్రకటనను పత్రికలకు విడుదల చేశారు :

"కొంతమంది పెద్దలు షరతులు లేని ఆంధ్రప్రదేశ్‌కు ఆంధ్ర నాయకులు సుముఖత చూపిస్తున్నారని ప్రధానమంత్రికి చెప్పున్నట్లు వచ్చిన వార్త నాకు ఆశ్చర్యం కలిగించింది. ఇది హాస్యాస్పదం. ఈ 4, 5 నెలలు ఆంధ్ర ప్రాంతంలో ఒకమారైనా సంఘారం చేయని పెద్దలు తప్ప ఇతరులెవరూ ఇటువంటి ప్రకటనలు చేయడానికి భావాలు పుట్టించడానికి సాహసించరు.

లోగడ 1956కు పూర్వం కూడా విశాలాంధ్ర భావంకు అనుకూలంగా తెలంగాణా పెద్దలు ఒప్పుకునే వరకు ఎవరూ ఏ షరతుల విషయమై ప్రశక్తి లేదు అన్న విషయం చరిత్రగతమైనది. అందరు జ్ఞాపకముంచుకోవాలి.

గత నవంబర్ 27వ తేదీనుండి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమే ఆంధ్రుల శాంతి, అభివృద్ధులకు ఏకైక శరణ్యమని చెప్తూ వచ్చిన ప్రత్యేకాంధ్రవాదులు ఈ లోజన ఆకస్మాత్తుగా అభిప్రాయం చాంచల్యం పొందుతున్నారంటే ఇది పాస్తినాపుర ప్రభువుల మనోభావానికి తదనుగుణంగా తదమయాయులు ప్రదర్శించే ప్రతిబింబం తప్ప మరొకటి కాదు. ప్రధానిని తప్పు మార్గంలో పెట్టడం అవిడేదో ఉపకారం చేస్తున్నట్లు అనుకోవడం ఎంతమాత్రం మంచిదికాదని, ఇక్కడ ఆంధ్రులకు అక్కడ ప్రధానికి త్రికరణశుద్ధిగా శాంతిని కోరేవారు ప్రత్యేకాంధ్ర రాష్ట్రం యొక్క తక్షణ నిర్మాణం ఏకైక పరిష్కార మార్గమని చెప్పినట్లయితే చెప్పినవారు ధన్యులు అవుతారు ఆంధ్ర ప్రజలూ ధన్యులవుతారు" (స్వ.వి.)

# కృష్ణాజిల్లాలోని విద్యా సంస్థలపై 72-73లో రూ 23 లక్షల ఖర్చు

బందరు, ఏప్రిల్ 16 : కృష్ణాజిల్లాలోని విద్యాసంస్థలపై 1972—73లో మొత్తం రూ. 2364446లు ఖర్చయినట్లు తెలిసింది.

కృష్ణాజిల్లాలో 9 తాలూకాల్లో 3 పురపాలకసంఘాలు, 17 పంచాయితీ సమితులు ఉన్నాయి. 20 ఉపాధ్యాయ తనిఖీ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. ప్రతి సమితిలో ఒక విద్యా విస్తరణాధికారి కూడా ఉన్నారు.

మొత్తం జిల్లాలో అన్ని యాజమాన్యాలలో 2169 ప్రాథమిక పాటశాలలు ఉన్నాయి.

ఇందులో ప్రభుత్వ గ్రాంటు పొందేవి 617, గ్రాంటు లేని స్వంత యాజమాన్యం క్రింద 15, ఇంగ్లీషు మీడియమ్ 9, పురపాలక సంఘాలవి 126, పంచాయతీసమితి ప్రాథమిక పాటశాలలు 1042 ఉన్నాయి. ఖనిగాక అన్ని యాజమాన్యాల క్రింద మరో 284 అర్హత కల్గిన ప్రాథమిక పాటశాలలు కూడా ఉన్నాయి. 1972 సెప్టెంబరు నాటికి మొత్తం సిబ్బంది ఉపాధ్యాయులతో సహా 7826 మంది ఉన్నారు.

అన్ని యాజమాన్యంలోని ప్రాథమిక పాటశాలలలో ప్రోత్సాహకరంగానే ఉంది. అయినా ఇంకా అవసరిగడ్డ సమితిలో 4750, మాజేరిపేట సమితి 4347, తిరువూరు సమితి వందు 6006, వందిగాము సమితిలో 4575 మందిని విద్యార్థులకు తీసుకోవలసి ఉన్నది.

1972—73లో అన్ని యాజమాన్యముల క్రింద ప్రాథమిక పాటశాల ఈ క్రింది విధంగా ఖర్చయింది:—

| | |
|---|---|
| స్వంతయాజమా | 1972—73 ఖర్చయినది |
| స్వంతలోనిప్రాథ | కేటాయించిన |
| మికపాటశాలలు | ద్రవ్యము |
| ప్రణాళికలో లేనివి | 5080500—4721500 |
| ప్రణాళికలో వున్నవి | 202760—202760 |
| వు.పా.సం. ప్రాథమిక పాటశాలలు | 573696—573696 |
| ప్రత్యేక పాటశాలలు | 1050000—1050000 |
| సబ్సిడరీ, పాటశాలలు | 49850—49850 |

(స్వ. వి.)

# శ్రీమద్రామాయణము సుందరకాండ

శ్రీయామిజాల పద్మనాభ స్వామి

## త్రయోదశ సర్గ

ఇక్ష్వాకుకులనాశస్య
నాశశ్చేన్న భవేదసౌ,
సోహం నైవ గమిష్యామి
కిష్కింధాం నగరీమితః 38

సీతాదేవి కనిపించలేదని నేను చెప్పడం వల్ల జరిగేది సూర్యవంశం నశించడం, సమస్త వానరజాతి చావుమ్ము. కనక నేను ఇక్కడినుంచి కిష్కింధకు వెళ్లకపోవడమే మంచిది. (మంచి తరువాత చూసుకోవచ్చు. వెళ్లడమేలాగు? అని హనుమానుని ఆలోచన)

సచ శక్ష్యామ్యహం ద్రష్టుం
సుగ్రీవం మైథిలీం వినా
మయ్యగచ్ఛతి చేపాస్తే
ధర్మాత్మానౌ మహారథౌ 39

అశయా తౌ ధరిష్యేతే
వానరాణ్య మవిష్యతః

సీతాదేవిని చూడక అనలు సుగ్రీవుని దగ్గరకు వెళ్లడమేలాగు? వెళ్లి అతని ముఖం చూడగలనా ? కనక ఇక్కడినుంచి పోనేపోను. నేనిక్కడే ఉన్నట్టయితే నిప్పటికైనా సీతను చూసినప్పనే ఆశతో ధర్మాత్ములూ మహారథులున్నూ అయిన రామ లక్ష్మణులున్నూ, మహాప్రభావులైన సుగ్రీవాదులు వానరులున్నూ ప్రాణాలతో ఉంటారు. కనక ఇక్కడినుంచి వెళ్లకపోవడమే మంచిది.

హస్తాదానో ముఖాదానో
నియతో వృక్షమూలికః 40
వాస్యే వస్తో భవిష్యామి
ప్యాదుష్ట్యా జనకాత్మజాం.

సీత కనిపించకపోతే యిక నేను చేసేదేమున్నది! ... ఏ చెట్టు క్రిందనో ఉంటూ ఆ వేలకి చేతికి నోటికి ఏది దొరికితే అది తింటూ వానప్రస్థుడనై ఉండిపోతాను.

పాగరామావజే దేశే
బహుమూల ఫలోదకే. 41

ఆ సముద్రతీరాన ఎక్కడో ఒకచోట దుంపలూ, నళ్లూ – తింటూ ఇంత నీరు తాగుతూ కాలం గడపడమే నాకు కర్తవ్యం. లేదా–

చితాం కృత్వా ప్రవేక్ష్యామి
సమిద్ధమరణీ సుతం

ఉపవిష్టస్య వా సమ్య
గ్జ్వలితం సాధయిష్యతః 42

శరీరం భక్షయిష్యంతి
వాయసాశ్శ్వాపదాని చ,
ఇదం మహర్షి భిర్దృష్టం
నిర్యాణమితి మే మతిః 43

అరణితో మథించి అగ్నిని పుట్టించి ఆ అగ్నితో చితిని పేర్చి ఆ సముద్ర తీరాన తమ త్యాగం చెయ్యడమే... ప్రాయోపవేశ వ్రతం చేస్తూ మరణించవా యీ కళేబరాన్ని కుక్కలూ, ఆడవిజంతువులూ తినిపోతాయి. ఇది మహర్షి సమ్మతమైన మరణమని నా అభిప్రాయం.

సమ్యగాహః ప్రవేక్ష్యామి
న చేత్పక్ష్యామి జీవితుం
సీతా దర్శనం కాపోతే లోకైనా నవీళ్లలో
ప్రవేశించి ప్రాణత్యాగం చేస్తాను.

[ వశిష్ఠం ]

# రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ చేతిని కోల్పోయిన స్థితి

ఆయన ప్రాణానికి ముప్పు మంచి తప్పుకొన్నట్లు తెలిసింది.

శ్రీ లక్ష్మీనారాయణతోపాటు ఉన్నఆయన బావమరిది, వ్యాయవాది శ్రీ ఎం. ప్రసాద్ రావు కూడా స్వల్పంగా గాయపడ్డారు.

# భారత్ - బంగ్లాదేశ్‌ల సమష్టి వైఖరి

(1 వ పేజీ తరువాయి)

దూతగా శ్రీ పి. ఎన్. హక్సర్ ఈ నెల మొదట్లో ఢాకాలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబ్‌తోనూ, డాక్టర్ కమాల్ హుస్సేన్‌తోనుజరిపిన సంభాషణల కొనసాగింపుగా, ఢిల్లీలో భారత, బంగ్లాదేశ్ విదేశాంగమంత్రులు యీ సంభాషణలు జరిగినై. వీటిలో కూడా శ్రీ పి. ఎన్. హక్సర్ ప్రముఖమైన పాత్ర వహించారు.

రెండు దేశాల పూర్తి ప్రతినిధి వర్గాల సంభాషణలలో పాల్గొనటమే కాక, శ్రీహక్సర్ డాక్టర్ హుస్సేన్‌తో విడిగా కూడా సంభాషణలు సాగించారు.

ఈ సంభాషణల ననుసరించి జరుపబడే కార్య ఏదయినా, రేపు విడుదల అయే భారత్, బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనపట్ల పాకిస్తాన్ వైఖరిపై ఆధారపడి ఉంటుంది అని పరిశీలకులు పేర్కొంటున్నారు.

ఈ సందర్భంలో ఢాకాకు హక్సర్ పర్యటన జరిపినప్పటి నుంచీ, యుద్ధ కైదీల విషయమై పాకిస్తాన్ ప్రచారం స్థాయిలో తగ్గుదల కన్పించింది అని పరిశీలకులు పేర్కొంటున్నారు.

భారత్‌లో పాక్ ప్రయోజనాలను చూచే భారత్‌లోని స్విస్ రాయబారి, డాక్టర్ ఫీస్ట్ రియల్, ఇప్పుడు ఇస్లామాబాద్ పర్యటనలో ఉన్నారు. పాక్ వెళ్లేముందు, విదేశాంగ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్‌తోను, తదితరులతోను ఆయన సమావేశం జరిపారు.

ఏప్రిల్ 11వ తేదీ ప్రసారంలో, పాకిస్తాన్‌లో డాక్టర్ రియల్ పర్యటన గురించి పాకిస్తాన్ రేడియో ప్రకటన చేసింది. ఆ విధంగా ఆ పర్యటనకు కొంత ప్రాధాన్యాన్ని పాక్ రేడియో ఇచ్చింది.

## హుస్సేన్ ప్రకటన

భారత ఉపఖండంలో మామూలు పరిస్థితిని నెలకొల్పటానికి సంబంధించిన వివిధసమస్యల విషయం భారత్ బంగ్లాదేశ్‌లు అనుసరించ దగు ఒకే వైఖరి రెండు దేశాల విదేశాంగ మంత్రులు రూపొందించాలని తెలుస్తున్నది.

నేటి ఉదయం బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డా: కమాల్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో నలభై నిముషాలు చర్చలు జరిపిన తరువాత యీ విషయం తెలియ జేశారు.

ఒకే వైఖరి అంటే ఏమిటో డా: హుస్సేన్ వివరించ లేదు. అయితే పాకిస్తాన్‌లో గల బెంగాలీలు, బంగ్లాలోగల పాక్ జాతీయులు, భారత్‌లోగల పాక్ యుద్ధ కైదీల విషయంలో అనుసరించదగు ఒకేరకమైన వైఖరి అని రూపొందిస్తున్నట్లు తెలుస్తున్నది.

డా: హుస్సేన్‌తో చర్చలు జరుపటానికి ముందు ప్రధాని రాజకీయ వ్యవహారాల ఉప సంఘంలోని తమ సహచరులతో చర్చలు జరిపారు. బంగ్లా విదేశాంగమంత్రితో ప్రధాని చర్చలుజరిపినతర్వాత భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఆయనను కలుసుకున్నారు.

బంగ్లాదేశ్ రాజ్యాంగం యింగ్లీషు ప్రతిని, బెంగాలీ ప్రతిని డా: హుస్సేన్ శ్రీమతిగాంధికి అందజేశారు.

—:o:—

# 71–72లో రాష్ట్ర విద్యుత్‌బోర్డు స్థితి మెరుగుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 16 : ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిబోర్డు 1971—72 సంవత్సరంలో నిర్వహణ ఖర్చులను తగ్గించి, మిగులును దాదాపు 16.9 శాతం మేరకు పెంచింది.

అయితే బోర్డుకు 2.60 కోట్ల రూపాయల మేరకు నష్టం వచ్చిందని, స్థిర రుసుముల పెరుగుదల దీనికి ప్రధాన కారణమని వార్షిక నివేదికలో పేర్కొనబడింది. అరుగుదల నిధికి, సాధారణ నిధికి జమలు గత సంవత్సరంకన్నా వరుసగా 12.5 శాతం (రు. 7.94 కోట్లు మేరకు), 15 శాతం (1.23కోట్ల మేరకు) పెరిగాయి.

ఖరీ చట్టబద్ధమైన బాధ్యతలు. అప్పుల నిలువతోపాటు యిని పెరుగుతాయి. వడ్డీ నిమిత్తం కేటాయింపు 20.7 శాతం అనగా 10.37 కోట్ల రూపాయలకు పెరిగింది. ఈ సంవత్సరం కట్టవలసిన వడ్డీ 12.97 కోట్ల రూపాయలు. గడచిన సంవత్సరం వడ్డీ 11.53 కోట్ల రూపాయలు. అంటే12.5 శాతం పెరిగింది. ఉత్పాదక కేంద్రాలు, ప్రసార సంపిణీ మార్గాలు, గ్రామీణ విద్యుదీకరణకు పెట్టుబడిని అధిక వడ్డీకి అప్పు పుచ్చుకొనడం వల్ల ఈ ఖర్చు పెరిగింది. 1971—72 బోర్డు పెట్టుబడి ఖర్చు 38.19 కోట్ల రూపాయలు.

# గోధుమ ఉత్పత్తిపై రిట్ దరఖాస్తుల ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన గోధుమ రవాణాఅదుపు ఉత్తర్వుపై సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్‌దరఖాస్తులను ఉపసంహరించుకొనటానికి ఇద్దరు టోకు వ్యాపారస్థులకు సుప్రీం కోర్టు నేడు అనుమతి యిచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ఫలవ ఆహార ధాన్యాల వ్యాపారంలో కొత్త తరహాకి తయారవుతున్నదని దరఖాస్తుదారులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఉనుమతి యిచ్చిన ఏజెంట్లు అనే కొత్తవర్గం ఏర్పాటవుతుందని దరఖాస్తుదారులు తమ దరఖాస్తులలో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగంలో 19వ అధికరణకు వ్యతిరేకమని కూడా దరఖాస్తుదారులు పేర్కొన్నారు.

దరఖాస్తులపై వివారణ జరుపుతున్న అయిదుగురు న్యాయమూర్తుల బెంచ్ వారు ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు వ్యాపారంపై అదుపునకు సంబంధించినదే కదా అనీ, దాని వలన ప్రస్తుతం వ్యాపారం చేసుకున్న వారు కూడా లైసెన్సులు పొంద వచ్చునుగదా అని ప్రశ్నించారు.

ఈ దశలో దరఖాస్తులను ఉపసంహరించుకొనటానికి అనుమతి యివ్వవలసిందిగా దరఖాస్తు దారుల న్యాయవాది శ్రీ గుప్త కోరారు.

—:o:—

విజయవాడ నుంచి

# ఢిల్లీకి అప్పుడే 55 వ్యాగన్ల మామిడికాయల ఎగుమతి

విజయవాడ, ఏప్రిల్ 16 : విజయవాడ మార్కెట్‌లో ఈ ఏడాది మామిడికాయల వ్యాపారం గత ఏడాదిలో సాగిన దానికంటే చాలా బాగా ఉంది. రైళ్ల ద్వారా న్యూఢిల్లీకి మామిడికాయల ఎగుమతి ఈ నెల 4వ ప్రారంభమయింది. ఇప్పటికే న్యూఢిల్లీకి 55 వ్యాగనులలో మామిడికాయలు ఎగుమతి చేశారు. గత ఏడాది ఇదే కాలంలో ఒక వ్యాగను చొరకు మాత్రమే ఎగుమతి అయింది.

విజయవాడ పండ్ల కమిషన్ వర్తకుల సంఘం కార్యదర్శి శ్రీ సుంకర కనకరావు ఈ విషయాలను తెలియచేస్తూ, జూలై మొదటి వారం వరకు మామిడిపంట ఉంటుందని, మే మొదటి వారంనుంచి జూన్ మధ్య వరకు చొరకు దిగుబడి సుమ్మారంగా ఉంటుందని మే మొదట తేదీనుంచి ప్రత్యేక రైళ్లలో రవాణా జరుగుతుందని అన్నారు.

మామిడికాయల రవాణా కాలంలో పాడైపోకుండా ఉండేందుకు వీలుగా వారానికి రెండు సార్లు డీసెల్ ఇంజనులు కల గూడ్సు రైళ్లను న్యూఢిల్లీకి నడపాలని రైల్వే అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# గన్నవరంలో సమైక్యతా సభ

144 వ సెక్షన్ జారీ

గన్నవరం, ఏప్రిల్ 16: మొన్న సాయంత్రం నాలుగ్గంటలకు ప్రజాప్రదర్శన, ఆరుగంటలకు బహిరంగసభ, ఆంధ్రప్రదేశ్ సమైక్యతా పరిరక్షణకు, అధిక ధరలకు వ్యతిరేకంగా జరుగుతుందని, కమ్యూనిస్టు పార్టీ గన్నవరం సమితి విభాగమునే గత రెండు మూడు రోజులనుండి ప్రచారం జరుగుచున్నది.

మొన్నఉదయం 144వ సెక్షన్‌ఉత్తర్వులు జారీయైనాయి. 4 గంటలకు ప్రజా ప్రదర్శన జరుగలేదు. కాని సుమారు 6.45 గంటలకు స్థానిక సెమన్ బ్యాంక్ వైపునుండి మేళతాళాలతో, నినాదాలతో పూరేగింపు బయలుదేరింది. గాంధి విగ్రహం దాటగానే పూరేగింపును పోలీసులు అటకాయించారు. వాయిద్యాలు ఆపి నినాదాలతో ప్రజలు సభాస్థలికి చేరారు.

రూరల్ డి. ఎస్. పి. శ్రీ కె. సి. హెచ్. వెంకటరెడ్డి ఇక్కడే మకాంచేసి, బందోబస్తు ఏర్పాటు చేశారు.

గన్నవరం తాలూకా రైతు సంఘ నాయకులు శ్రీ కాట్రగడ్డ పెద వెంకట్రాయుడు సభకు అధ్యక్షత వహించారు, ప్రశాంతంగా పూరేగింపు జరిపి, తాసిల్దార్‌కు మెమొరాండం ఇవ్వాలని సంకల్పించామని, నిన్న ఉదయం 11.30 గంటలకు 144వ సెక్షన్ జారీ చేయుట ఆశ్చర్యపడాల్సిన విషయం అని సమితి విభాగం కార్యదర్శి శ్రీ గొంది వెంకటేశ్వరరావు తమస్వాగతోపన్యాసంలోపోలీసులనువిమర్శించారు

గన్నవరం తాలూకా మెట్ట ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి, ప్రతి పంచాయతీలోను బియ్యం డిపో ప్రారంభించి, కిలో 75 పైసలకు అమ్మాలని, నిత్యజీవితావసర వస్తువులను ప్రజలకు సరఫరా చేయాలని, వ్యక్తిగత హామీలపై కార్మికులకు రు. 200 వంతున అప్పు లివ్వాలని ఇంతకు ముందు జరిగిన సదస్సులో తీర్మానించామని శ్రీ గొంది ప్రకటించారు.

రాష్ట్రప్రతిపక్షనాయకులు శ్రీవేములపల్లి శ్రీకృష్ణమాట్లాడుతూ,ఇరుప్రాంతాభిప్రాయాలు ప్రజలు వినినిర్ణయించుకోవాలని విజ్ఞప్తిచేస్తూ మాజీ మంత్రులను, ఉద్యమ నాయకులను నిశితంగా విమర్శించారు.

ప్రత్యేకరాష్ట్రం వస్తే ఒక్క ఉద్యోగం కూడా అదనంగా రాదని, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, విదేశీ మూలధనాలు, పంచదార ఫ్యాక్టరీలపై ప్రభుత్వ స్వాధీనం ద్వారా నిరుద్యోగ సమస్య నివారించవచ్చునని శ్రీ వేములపల్లి సూచించారు.

రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కొండ్రు సుబ్బారావు కూడా సమైక్యత ఆవశ్యకత గూర్చి మాట్లాడారు.

శ్రీ దాసరి నాగభూషణం వేదిక అలంకరించారు.

కాకినిక్కారు, తెల్లబసినుగల సుమారు 60 మంది వాలంటీర్లు సభ చుట్టూ పార్టీ జండాలు పుచ్చుకొని నిలబడుట కన్పించింది.

శ్రీవెంకట్రాయుడువందనసమర్పణచేశారు

# సోపలిజం వెర్రి గలవారితో పొత్తు తగదు: మధు మెహతా హెచ్చరిక

మద్రాసు, ఏప్రిల్ 16 : ఇతర రాజకీయ పక్షాలతో ఎన్నికల పొత్తు కుదుర్చుకొనడం విషయంలో తొందరపడి వ్యవహరించవలదని, స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధుమెహతా నిన్న తమ పార్టీ సభ్యులను హెచ్చరించారు.

శ్రీ మెహతా నిన్న ఉదయము తమ పార్టీ ఆరవ జాతీయ మహాసభకు నివేదిక సమర్పిస్తూ, హృదయాలు, మనసులు ఖచ్చితమైన ఏకీభావము లేనప్పుడు ఇతర రాజకీయ పక్షాలతో ఎలాంటి పొత్తు ఉండరాదని ఆయన అన్నారు.

"సోషలిస్టులుగా కనపడాలన్న వెర్రి ఇంకా వదలించుకోని పార్టీలు, లేదా వ్యక్తులతో అవసరార్థం చేతులు కలపడం ఆత్మ హత్యా సదృశమని" ఆయన హెచ్చరించారు.

మొన్న జరిగిన మహాసభ ప్రారంభ సమావేశానికి పంజాబ్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. కామరాజ్ పోజరు కావడం గురించి ప్రస్తావిస్తూ, "వారు వచ్చి శుభాకాంక్షలు తెలిపితే స్వీకరిద్దాం. కాని వారి మద్దతుకోసం మనం తొందరపడవద్దు" అని ఆయనఅన్నారు. శ్రీ బిజూ పట్నాయక్ విషయంలో కూడా ఇది వర్తిస్తుందని ఆయన తెలిపారు.

పార్టీ బలహీనంగా వుందని భావించి మద్దతు కోరదలిచేవారు కొందరున్నారని చెబుతూ, పార్టీకి తనకాళ్లమీద నిలబడగలశక్తి వున్నదని ఆయన వాదించారు.

రాబోవు సంవత్సరాలలో ఇతర పక్షాల సభ్యులు వాస్తవాలను చాలినంతగా గుర్తించి, భారత్ సమస్యల పరిష్కారానికి ఆచరణ సాధ్యమైన, వివేకవంతమైన దృక్పథాన్ని అనుసరించడానికివారు సిద్ధపడితే, వారితో చేతులు కలపడానికి వెనుదీయరాదని శ్రీ మెహతా అన్నారు.

స్వతంత్ర పార్టీ వాదాన్ని ప్రతిపక్షంలో ప్రజాస్వామిక దృష్టి గలవారు, మొండిపట్టులేని వారికి నచ్చజెప్పడానికి కృషి చేయాలని, అలా చేస్తేనే ఆలోచన సారూప్యంగల వారితో కొత్త పార్టీని నిర్మించడానికి మార్గం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

పార్టీనుంచి వెళ్లపోయినవారు పార్టీ ఆదర్శాలు, లక్ష్యాలను బలపర్చడానికి, వాటికోసం కృషిచేయడానికి పూర్తి స్థితనిశ్చయంతో వస్తే తిరిగి వారిని పార్టీలో చేర్చుకొనడానికి ఆయన సంసిద్ధత వ్యక్తం చేశారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన ఆవశ్యకత కాంగ్రెస్ వారికిగాని కమ్యూనిస్టులకుగాని లేదని వ్యక్తిగత సంబంధాల ద్వారా ప్రజలకు వివరించడం పార్టీ ప్రధాన కర్తవ్యమని శ్రీ మెహతా అన్నారు. ప్రజల సమస్యను పరిష్కరించగల నిర్దిష్ట ప్రణాళికలుగల పార్టీ స్వతంత్రపార్టీ, ఒక్కటేనని ప్రజలకు నచ్చజెప్పాలని ఆయన చెప్పారు.

రాష్ట్రాలకు మరిన్ని హక్కులకోసం ఉద్యమాన్ని సమీకరించడానికి పార్టీ కృషిచేయాలని, భారత సమైక్యంగా వుండాలని కోరుతున్నప్పటికి ఢిల్లీలో కూర్చున్న కొద్దిమంది వ్యక్తులు తమ సెంటిమెంట్ పేరితపథకాలను రాష్ట్రంపై రుద్దడానికిచేసే ప్రయత్నాలను ప్రతిఘటించాలని ప్రజలకు చెప్పాలని ఆయన కోరారు.

నిన్న ఉదయం మహాసభలో అత్యధికభాగం సమయం కార్యదర్శి నివేదికపై చర్చకు వినిగించబడింది.

కేరళకు చెందిన ఒక ప్రతినిధి ప్రసంగిస్తూ, శ్రీ బిజూపట్నాయక్‌కు ఎత్తులు వేయడం బాగా తెలుసునని ఒరిస్సాకు తిరుగు లేని నాయకుడు కావడానికి ఆయన స్వతంత్ర పార్టీ పలుకుబడిని ఉపయోగించుకునే అవకాశం కలదని అందువల్ల ఆయనతో పొత్తు పెట్టుకోరాదని హెచ్చరించారు.

ఒరిస్సాకు చెందిన శ్రీ కె. పి. సింగ్‌దేవ్ మాట్లాడుతూ,యువజనులమపార్టీ నిర్లక్ష్యం చేసిందని, అందువల్ల, వెంటనే ఒక యూత్ పోరును ప్రారంభించాలని అన్నారు.

పార్టీ రాజస్థాన్ శాఖ కార్యదర్శి శ్రీ కల్యాణ సింగ్ కాల్వే ప్రసంగిస్తూ, "గరీబీ హటావో" నినాద వైఫల్యాన్ని ప్రధాని స్వయంగా అంగీకరించారని, నినాదాలకు ప్రజలు మోసపోకుండా నిరోధించడానికి పార్టీ తగు చర్యలు గైకొనాలని చెప్పారు.

—:o:—

# విద్యుత్ కొరతవల్ల విశాఖరేవుకు నష్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : విద్యుచ్ఛక్తి కొరతవల్ల విశాఖపట్టణం రేవుకు నష్టం వాటిల్లిందని, నౌకా, రవాణా శాఖ మంత్రి శ్రీ రాజబహదూర్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డువారు విద్యుచ్ఛక్తి కొత తీవ్రంగా విధించడం చేత విశాఖ పోర్టు ట్రస్ట్‌వారు అవసర మైనపుడు ఉపయోగించుకోడానికి 1000 కిలోవాట్ల డీసెల్ జనరేటర్‌ను, చేషర్ జెనరేటర్ కాంట్రాక్షన్ వద్ద కొన్నారని మరో 3.5 మెగావాట్ల జనరేటర్ కొనడానికి ప్రయత్నం చేస్తున్నారని మంత్రి ఒక సభ్యుని ప్రశ్నకు జవాబుగా తెలియచేశారు.

—:o:—

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : హుగ్లీనది వంతెన నిర్మాణంపై ముగ్గురు నిపుణుల సలహాలు పొందడానికి పశ్చిమబెంగాలు ప్రభుత్వం నిర్ణయించింది.

డా. టి. వి. ఎస్. చలపతిరావు విజ్ఞప్తి

# "వేర్పాటుకై ఆంధ్ర తెలంగాణా ఎం. ఎల్. ఎ.ల సమష్టి కృషి"

విజయవాడ, ఏప్రిల్ 16 : 16 సంవత్సరాల తరువాత కూడా తమకు ఇవ్వబడిన రక్షణలను వదులుకోలేకపోతున్న తెలంగాణా ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. సీ. లు, ఈ నెల 28వ తేదీన ప్రత్యేకాంధ్రకై పోరాడిపోయిన ఆంధ్ర ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. సీ. లు హైదరాబాద్‌లో పెట్టుకుంటున్న సమావేశానికి పోజరై వారితో చేతులు కలిపి ప్రత్యేకాంధ్రకై పోరాడటం మంచిదని" మాజీ శాసనసభ్యులు ప్రముఖ రాజకీయవేత్త అయిన శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు విజ్ఞప్తి చేశారు.

రెండు వేరు రాష్ట్రాల ఏర్పాటుకే కాదు. తద్వారా ప్రధాని శ్రీమతి గాంధి రూపొందించిన సాంఘిక ఆర్థిక కార్యక్రమాల అమలుకుకూడా వారు ఆంధ్ర వేర్పాటు వాదం ఎం. ఎల్. ఏ. లతో చేరాలని శ్రీ చలపతిరావు విజ్ఞప్తి చేశారు.

పత్రికా ప్రతినిధులతో నేటి ఉదయం ముచ్చటిస్తూ శ్రీ తెన్నేటి చలపతిరావు విశాలాంధ్ర ఏర్పడడానికి దోహదించిన పరిస్థితులు ఆంధ్రుల అవుదార్యం మున్నగు వాటిని వివరించారు. 16 సంవత్సరాల తరువాత ఆంధ్రుల వేర్పాటు కావాలని కోరటానికి కూడా కారణాలను ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో 28వ తేదీనాడు ఆంధ్ర శాసనసభ్యుల సభల ప్రముఖ్యత దృష్ట్యా ఆ సభా నిర్వాహకులు, తమవంటి దృక్పథం గల ఇతర అన్ని వర్గాలవారికి వ్యక్తులకు ఆహ్వానాలు పంపగలరన్న విశ్వాసాన్ని ఆశను కూడా ఈ సందర్భంలో శ్రీ చలపతిరావు వ్యక్తం చేశారు.

"ఉభయ ప్రాంతాలలోని ఉద్యోగాల పద్ధతులను, సర్వీసులను సమన్యయం చేయవలసిన ఆవసరమున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఎంత ప్రయత్నించినా అది కుదరటంలేదు కనుక ఒకవేళ ముల్కీ నియమాలు, ప్రాంతీయ సంఘాలు, వేరే బడ్జెట్‌లాంటివి మాట వరసకు పోయాయనుకున్నా— వకడ్డంటీ అయిన సమర్థవంతమైన పరిపాలన ఎట్లా సాధ్యం కాగలదు అని ఆయన ప్రశ్నించారు.

రాజకీయవేత్తల మధ్య ఉద్యోగ సర్వీసుల మధ్య పాంతన లేనిచో బలహీనవర్గాలకు పనికివచ్చే ఆర్థిక సాంఘిక పథకాల అమలు సాధ్యంకాదు. వాటిని అమలు చేయాలని కోరేప్పుడు, సమైక్యతావాదుల సైతం వాటి అమలుకు వెంటనే అవసరమైతే వేర్వేరు రాష్ట్రాలయినా, అంగీకరించి పూనుకోవాలి తప్ప, ఏమాత్రం అవసరం కానరాని జేబురుతు సమైక్య రాష్ట్రానికై వేచి ఇంకా కాలయాపన చేయటం భావ్యము కాదని కూడా ఆయన సూచించారు.

శ్రీ చలపతిరావు ఇప్పటికే ఆలస్యమైపోయిన రాష్ట్ర విభజనను ఇంకా ఆలస్యం కానివ్వక 28వ తేదీనాటి సమావేశంలో ప్రజలచే ఎన్నుకోబడిన అందరూ ఏకమై తమ మద్దతును రాష్ట్ర విభజనకై ప్రకటించాలి అని, ఆయన కోరారు.

—:o:—

# బందరు సమైక్యవాదుల సభలో నాటుబాంబు ప్రేలుడు

బందరు, ఏప్రిల్ 16 : గత రాత్రి మున్సిపల్ పార్కులోకమ్యూనిస్టు సమితి ఆధ్వర్యంలో జరిగిన సమైక్యతాబహిరంగ సభలోకి ఎవరో పెద్ద నాటు బాంబు విసిరారు. అయి లేదిది పార్కులో ఒక మూలపడి పెద్ద మోత మాత్రం వచ్చిందని, ఆ సమీపంలో ఎవరూ లేనందున ఎవరికి గాయాలు తగలలేదు అని తెలిసింది. మోత ఫర్లాంగు దూరం వినిపించిందట. ఈ సభ అనంతరము కమ్యూనిస్టులు వెళ్లిపోతూ నినాదాలు చేశారు అని ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ రోడ్డు మీద ప్రత్యేకాంధ్రవాదులుగా చెప్పబడేవారు కొన్ని సోడాలు వేశారని తెలిసింది. ఒకరికి మాత్రం చేతికి గాయం అయినట్లు చెప్పుకుంటున్నారు. అనంతరము బయటి గ్రామాలనుండి సమైక్యతా సభకు వచ్చినవారు తిరిగి తమ గ్రామాలకు వెళ్లేటప్పుడు పట్టణ పరిహద్దుల వరకు పోలీసు రక్షణ ఏర్పాటు చేశారు. (స్వ. సి.)

# పాకిస్తాన్ నుంచి యుద్ధ ప్రమాదం

## జనసంఘ్ నాయకుడు వాజ్‌పాయ్ వివరణ

లూధియానా, ఏప్రిల్ 16 : కాశ్మీర్‌లోని పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని కూడా తిరిగి యిచ్చివేయడం నభో ఏకమొత్తమైన పరిష్కారాన్ని పాకిస్తాన్‌తో కుదుర్చుకోవాలని జనసంఘ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజిపాయ్ విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్‌నుంచి బెదర ఉందని కాంగ్రెసు నాయకులు కూడా నమ్మతిస్తున్నారని పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌నుంచి యుద్ధ ప్రమాదం ఉందని తాము చెప్పినప్పుడు కేంద్ర నాయకులు పట్టించుకోలేదన్నారు. అర్థికరంగంలో ప్రభుత్వ వైఫల్యంనుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వారు దానిని ఉపయోగించుకోదలచారన్నారు. బంగ్లాదేశ్ అనుమతి లేకుండా పాక్ యుద్ధ కైదీలను విడుదల చేయడానికి జనసంఘం వ్యతిరేకి అని శ్రీ వాజిపాయ్ అన్నారు.

స్వతంత్ర భారత దేశంలో ముస్లిం లీగుకు స్థానం ఉండరాదన్నారు. అయితే దాని శాఖలు వ్యాపిస్తున్నాయన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలకు సంబంధించి త్వరలో ఢిల్లీలో అఖిలపక్ష సదస్సు జరుగగలదన్నారు.

—:o:—

# రాష్ట్రాలలో గృహ నిర్మాణ పథకాలకై రు. 30 కోట్ల ఖర్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: 1973-74 సంవత్సరానికి అన్ని రాష్ట్రాలలోను (కేంద్ర పాలిత ప్రాంతాలు మినహా) గృహనిర్మాణ కార్యక్రమాలకు రు 3063 లక్షలు ప్రణాళికా ఖర్చు క్రింద తాత్కాలికంగా కేటాయించినట్లు లోక్‌సభలో నేడు గృహ నిర్మాణ సహాయ మంత్రి శ్రీ వోహ్రామెహతా తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాలలో భూములు లేని వారికి ఇళ్ల స్థలాలు యివ్వటానికి 5 కోట్ల రూపాయలు కేటాయించినట్లు కూడా ఆయన తెలిపారు.

# టక్కు ప్రమాదంలో 10 మంది మృతి

మండి, హిమాచల్‌ప్రదేశ్, ఏప్రిల్ 16: ఇక్కడకు 35 కిలో మీటర్ల దూరంలో గతరాత్రి ఒక ట్రక్కు గోతిలో పడిపోవడంతో అందులో వున్నవారిలో కనీసం 10 మంది మరణించారు. 15 మంది తీవ్రంగా గాయ పడ్డారు.

# గోదావరి జిల్లాలో కంట్రోలు ధరలకు నూలు పంపిణీ చర్యలు

కాకినాడ, ఏప్రిల్ 16 : చేనేతశాఖ డైరక్టర్ శ్రీ ఎల్. మాలకొండయ్య నిన్న సాయంత్రం యిక్కడకు వచ్చి, కంట్రోలు నూలు పంపిణీకి రేషన్ కార్డులు జారీ చేసే నిమిత్తం జిల్లాలో పనిచేస్తున్న చేనేత మగ్గాలసంఖ్యను పదింపు చేసేందుకుగాను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, ఒక ప్రభుత్వ ప్రతినిధి, ఒక చేనేత పరిశ్రమల సహకార సంఘాల ప్రతినిధి, ఒక మాస్టర్ వీవర్ల ప్రతినిధితో సంఘాన్ని ఏర్పాటు చేసే విషయమై జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరిపారు.

ఈ సభకు పనిచేస్తున్న తీరును పర్యవేక్షించేందుకు జిల్లాస్థాయి సంఘాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని గురించి కూడా ఆయన చర్చించారు. ఈ సంఘంలో లెజిస్లేటర్లఅనధికారులు సభ్యులుగా వుంటారు.

శ్రీ మాలకొండయ్య, తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల చేనేత, జవుళిశాఖల సిబ్బందిని కలుసుకుని, నూలు కంట్రోలు పథకాన్ని దానిని సమర్థంగా అమలు పర్చడానికి గైకొనవలసిన చర్యలను వివరించారు.

ఎన్ని మగ్గాలు పనిచేస్తున్నాయో ఖచ్చితంగా లెక్కచేసి, 1973 మార్చినెలకు తాత్కాలిక ప్రాతిపదికపై వివిధ రకాల చేనేత వారికి నూలు పంపిణీ చేయబడు తుందని ఆయన తెలిపారు.

ప్రైవేట్ వర్తకుల వద్దగల నూలు నిల్వలు ప్రకటించబడేందుకు, జవుళి కమీషనర్ యిచ్చిన కోటాతోపాటు ఆ నిల్వలను కూడా రాష్ట్రంలో పంపిణీ చేసేందుకు శక్తి మంతమైన చర్యలు గైకొనబడతాయని తెలుస్తున్నది.


Litex
REGD. T.M.
లైటెక్స్‌టిపం
ప్రకాశముగా
మండుచూ
అధిక కాలము
వుంటుంది
ఆర్. శాంతిలాల్
ఎలక్ట్రిక్ కం.,
35, ఇజ్రా వీధి, కలకత్తా—1
దక్షిణ ఇండియాకు ఏజెంట్లు :—
ఈస్ట్రన్ ఏజెన్సీస్ (రిజిస్టర్డ్)
49, బందరు వీధి, మద్రాసు— 1.

శ్రీ సూర్య ఆయుర్వేద నిలయం
(Regd)

సూర్యాస్ మందులు
పిఠాపురం ఆంధ్ర—ఫోన్:60
ఆయుర్వేదములో గొప్ప పరిశోధన
పరిశోధకులు-వైద్య మార్తాండ
పాలంకి వెంకట
సూర్యనారాయణమూర్తి
వేటి వలన అసాధ్యముగనున్న అనేక కఠిన వ్యాధులకు చికిత్స చేయుదురు. ఎటి వ్యాధులతో బాధపడుచున్న వారైనను సంప్రదించవచ్చును.
ప్రధాన వైద్యులు ప్రతి నెల విశాఖపట్నం వచ్చు తేదీలు :
(మకాం : హోటల్ ఊటీ)
1973 ఏప్రియల్ నెలలో 20 వ తేది, మే : 22, జూన్ : 21, జూలై : 20, ఆగస్టు : 21, సెప్టెంబరు : 21, అక్టోబరు: 23, నవంబరు : 21, డిశంబరు : 21.
పై తేదీలకు ముందు రోజున అనకాపల్లి : శ్రీనివాస లాడ్జిలో వుండి వ్యాధిగ్రస్తులను పరీక్షించెదరు.
సంప్రదించు వేళలు : ఉదయం 8 నుండి 12, సాయంత్రం 3 నుండి 4వరకు.
-Swastik

వైద్యనిపుణుల రాక!
చర్మ వ్యాధులు, ఆస్మా, వరముల బలహీనత నిపుణులు
మా ప్రధాన పిడ్డ వైద్యులు

Dr. R. V. రాజన్, B.M.P. (Ind) S.M.P.
క్రింది కేంద్రాలకు ప్రతి నెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, మహమేహం, ఆస్మా, దగ్గు, రొమ్ముకావిడ, వరముల బలహీనత, ధాతుబలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.
పర్యటన కార్యక్రమం
సంప్రదింపునకు ఫీజు రు. 3. వస్త్రదించే వేళలు :— ఉ 8 నుండి సా. 4వరకు
17 & 18 ఏప్రిల్ హైదరాబాద్—తాజమహల్ హోటల్, ఆబిడ్ రోడ్,
19 " భీమవరం—శంకర్ లాడ్జి, తాలూకా ఆఫీసు ఎదురుగా,
20 " అమలాపురం—గాయత్రీలాడ్జి, హైస్కూల్ రోడ్,
21 " రాజమండ్రి— శాంతినివాస్, మెయిన్ రోడ్
22 " తాడేపల్లిగూడెం— శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదుట.
23 " విజయవాడ— మోడరన్‌కేఫ్, సామారంగం చౌక్.
24 " గుంటూరు— ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్.
25 " నరసరావుపేట— శ్రీనివాస్ లాడ్జి, తాలూకా ఆఫీస్ఎదురుగా
26 " ఒంగోలు— హోటల్ అలిఖాన్, మెయిన్ రోడ్.
27 " నెల్లూరు— శ్రీ కోమల లాడ్జి, కె. జి. వీధి.
28 " తిరుపతి— హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర.
29 " చిత్తూరు— ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.
KARTHIKEYA VAIDYASALAI,
PALANI (Tamil Nadu)

"సౌభాగ్యాభివృద్ధికి ఇదే మీ పాస్-బుక్"
సంపూర్ణవిశ్వాసంతో మీ భవిష్యత్తును ఎదుర్కొనండి. జీవితం నవ్వులతో ఆనందమయం చేసుకోండి. పొదుపవుతున్న మీధనం ఎలా వృద్ధిచెందుతున్నదీ, వడ్డీ ఆర్జిస్తున్నదీ, నిర్ణీత కాలాల

## సమ్మె కాలానికి ఫీజుల చెల్లింపు : వాల్తేరు విద్యార్థుల తిరస్కృతి

విశాఖపట్నం, ఏప్రిల్ 16 : ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన ఆర్ట్స్, సైన్సెస్, లా, ఓరియంటల్, ఇంజినీరింగ్, స్టెల్లా కళాశాలల విద్యార్థులు అందరూ తరగతులకు హాజరవుతున్నారు. అయితే వారు సమ్మెకాలానికి ట్యూషను రుసుములు, హాస్టల్ రుసుములను కట్టించడానికి నిరాకరించడంతో విశ్వవిద్యాలయంవారు తీవ్రమయిన ఆర్థిక సమస్య ఎదుర్కోవలసి వస్తోంది. సమ్మె కాలంలో హాస్టల్ సిబ్బందికి జీతాలను విశ్వవిద్యాలయం వారే చెల్లించారు. విశ్వ విద్యాలయ ఆర్థిక సమస్యలు, విద్యార్థుల కోర్కెలను అవగాహనచేసికొనే విధంగా లేదు. (స్వ.వి.)

## భద్రాచలం ఆలయానికి రు. 191 వేలఆదాయం

భద్రాచలం, ఏప్రిల్ 16 : భద్రాచలం సీతారామస్వామి దేవాలయానికి ఈ ఏడాది శ్రీరామనవమి సందర్భంగా 191372.78 రూపాయల ఆదాయం వచ్చింది. గడచిన ఏడాది రూ. 143367—72 ఆదాయం వచ్చింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ పి. నాగిరెడ్డి నేటి ఆదాయం పత్రికా విలేకరులకు ఈ విషయం తెలియజేశారు. (స్వ. వి.)







## సంజీవరెడ్డి ప్రకటనపై గౌతు లచ్చన్న, రత్నసభాపతి ఆశ్చర్యం

మద్రాస్, ఏప్రిల్ 16 : షరతులు లేని ఆంధ్రప్రదేశ్ సమర్థిస్తూ సవాళ్ళు విసురుతూ సీనియర్ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల చేసిన ప్రకటన పట్ల ఆంధ్రోద్యమ నాయకులు శ్రీ గౌతులచ్చన్న, శ్రీ రత్నసభాపతి ఆశ్చర్యం ప్రకటించారు.

శ్రీ సంజీవరెడ్డి తమ సవాలును ఆంధ్ర ప్రజలు ఏ పద్ధతిలో స్వీకరించాలని అఖిల పిస్తున్నారో ఆయనే చెబితే బాగుంటుందని శ్రీ లచ్చన్న అన్నారు.

ఎంతోకాలం నిద్రాణంగా వున్న వీరాదట శ్రీ సంజీవరెడ్డి యిప్పుడు బయటికి వచ్చి, 'షరతులులేని ఆంధ్రప్రదేశ్‌కు ఆంధ్రులు సుముఖులు, ఈ విషయంలో ఎవరికైనా అనుమానాలు వుంటే ఆ సవాలును నేను స్వీకరిస్తాను' అని ప్రకటించటం చాలా ఆశ్చర్యకరంగా వుందని శ్రీ లచ్చన్న, శ్రీ రత్న సభాపతి వేరొక ప్రకటనలో అన్నారు.

'రాష్ట్ర విభజన కన్నా గత్యంతరం లేదని చిత్తూరు నుండి ఒక ప్రకటన చేసిన శ్రీ సంజీవరెడ్డి యిప్పుడు హటాత్తుగా తమ మనస్సును ఎలా మార్చుకున్నారో అర్థంకావటం లేదు. రాష్ట్రవిభజనను సాధించటానికిఉభయ ప్రాంతాలకూ ఢిల్లీకి చెందిన నాయకులతో సంప్రదించి వారిని ఒక దారికి తెచ్చే విషయంలో పూనిక వహించ గలరా అని మూడ ఆ సందర్భంగా చిత్తూరులో శ్రీ సంజీవరెడ్డిని ప్రశ్నించడం జరిగింది. "నా వద్ద అధికారం లేదు. అందువల్ల నేను పూనిక వహించలేను' అని అప్పట్లో శ్రీ సంజీవరెడ్డి సమాధానం యిచ్చారు. అప్పట్లో అలా అన్న శ్రీ సంజీవరెడ్డి యిప్పుడు యీ సవాలును ఎలా స్వీకరించగలరు. ఈ మధ్యలో వచ్చిన మార్పు ఏమిటి?అయన వైఖరిమారటానికి కారణం ఏమిటి? ఇవన్నీ దురూహ్యంగా వున్నాయి.

కావాలనుకుంటే ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన ఏ నాయకుడైనా ఈ సవాలును స్వీకరించ వచ్చు. ఢిల్లీకి చెందిన నాయకులెవరైనా ఈ సవాలును స్వీకరించినా మాకు అభ్యంతరం లేదు. ఇంతకు తమ సవాలును ఆంధ్రప్రజలు ఎలా స్వీకరించాలని శ్రీ సంజీవరెడ్డి కోరుతున్నారో ఆయనేచెబితే బాగుంటుంది'అని శ్రీ లచ్చన్న, శ్రీ రత్న సభాపతి తమ ప్రకటనలో అన్నారు.

—:o:—

## వాల్తేరులో పండుగ రోజుల్లోను, ఆదివారాలలోను కూడా తరగతులు

విశాఖపట్నం, ఏప్రిల్ 16 : ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని స్టాటిస్టిక్స్, ఎకనమిక్స్, మేథమేటికల్ ఫిజిక్స్ శాఖల వారు శ్రీరామనవమి రోజున కూడా తరగతులను నిర్వహించారు. ఆఖరుకు నిన్న ఆదివారం నాడుకూడా కొన్ని తరగతులు జరిగాయి. అధికారుల ఈ వైఖరిని విద్యార్థులు నిరసిస్తున్నారు.

### ప్రపంచ మానవతా దినోత్సవం

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆవరణలో మొన్న "ప్రపంచ మానవతా దినోత్సవం జరిగింది. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. ఎన్. మూర్తి సభకు అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు, ప్రొఫెసర్ కె. రామకృష్ణారావు, రాజకీయ మానవతావాదం, మానవతా తత్వశాస్త్రం మొదలైన వాటిని గురించి మాట్లాడారు. (స్వ.వి.)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 : ఇన్‌కమ్‌టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ పదవులను 1973 ఏప్రిల్ 2 నుండి ఆ శాఖలో ఒకటవ తరగతి సర్వీసులుగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయంపై స్టే యివ్వటానికి సుప్రీంకోర్టు నిరాకరించింది.

టాంజానియా దేశంలో సైకిళ్ళు కర్మాగారం స్థాపనలో సాంకేతిక సహకారమందించు ఒడంబడికపై వీరాద అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సోనేపట్ యొక్క జాయింటు డైరెక్టరు శ్రీ జయదేవ్‌కపూర్ మరియు టాంజానియా నేషనల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ జనరల్ మేనేజరు దార్‌ఎస్‌సలాంలో సంతకాలు చేస్తున్న దృశ్యం.

## దిగువ సీలేరు ప్రాజెక్టు పూర్తిచేయడానికి సొమ్ము కొరత

విశాఖపట్నం, ఏప్రిల్ 16 : దిగువ సీలేరుప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడానికి అవసరమయిన సామగ్రియావత్తు చాలాకాలం క్రితమే వచ్చింది. అయితే పనికి అవసరమయిన కొద్దిపాటి సొమ్ము లభించనందువల్ల నిర్మాణం పూర్తిచేసే కృషికి అంతరాయం ఏర్పడినట్లు పరిశ్రమల శాఖ అధికారి ఒకరు ఇక్కడ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కొద్ది మొత్తం మంజూరు విషయంలో శ్రద్ధగైకొన్నట్లయితే రాష్ట్రంలో విద్యుత్‌కొరతను చాలా వరకు నివారించవచ్చునని ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తి సంస్థ మాజీ సభ్యులు ఒకరు ఆంధ్రపత్రిక విలేఖరితో మాట్లాడుతూ విద్యుచ్ఛక్తి సంస్థవారు విజయవాడ, విశాఖ రేవులోని ధర్మల్ కేంద్రాలను అమ్మివేసి ఆ మొత్తాన్ని తమ ఆదాయంలో మిగులుగా చూపించారని వెల్లడించారు. (స్వ.వి.)

## ఉత్తేజ పరచిన దేశోద్ధారకుడు

### ఆంధ్రపటాలం జోహార్లు

గుంటూరు, ఏప్రిల్ 16 : దేశోద్ధారక, కళాప్రపూర్ణ, విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి 35వ పుణ్యవర్ధంతి సభగుంటూరు ఆంధ్రపటాలం ఆధ్వర్యమున వాణిజ్యప్రభ కార్యాలయంలో జరిగింది.

ఆంధ్రపటాలం అధ్యక్షులు శ్రీ పాటి కేశవరావు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి తొలి అధ్యక్షులైన శ్రీదేశోద్ధారక కాశీనాథునినాగేశ్వరరావుపంతులు గారు ఈనాడు జీవించి వుంటే కాలహరణం కకుండా జన నష్టము కలుగకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించి వుండేవారు అన్నారు. జేబులో చెయ్యిపెడితే, చేతికి ఎంత డబ్బు వచ్చిందో లెక్క చూచుకోకుండా ఆడిగిన వారికి లేదనకుండా ధనరాసుల్ని పంచిపెట్టిన విశ్వదాత లేనిలోటు తీరదు. దేశాన్ని ఉద్ధరించటానికి కంకణం కట్టుకుని దేశంయావత్తు పర్యటన చేసి భారతీయులకు స్వరాజ్యం కావాలని బ్రిటిష్‌వారితో పోరాటం సలిపిన మహనీయుడు దేశోద్ధారకుడు. కళాకారులను, కవులను, రచయితలను ఉత్తేజ పరచి తెలుగు వారికి తొలిగా తెలుగు దిన పత్రికను ప్రసాదించిన కళాప్రపూర్ణుడు శ్రీ నాగేశ్వరరావు పంతులుగారులని ఆయన జోహార్లు అర్పించారు.

శ్రీపంతులుగారి దీక్ష, పేదాశక్తి, నాయకత్వం, దానధర్మాలు, ప్రజాసేవగురించి శ్రీ యం. బిజయ్య, కె. కోటిరెడ్డి, మల్లెంకొండ సుబ్బారావు, పాటిమదన్‌మోహన్ మొదలగువారు ఉపన్యసించారు.

### నాయకులకు విద్యార్థి ప్రతినిధుల హెచ్చరిక

## అవకాశ వాదానికి లొంగేవారిని ప్రజలు క్షమించరు

విశాఖపట్నం, ఏప్రిల్ 16 : ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్య మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ కె. బాబు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ లా పేర్కొన్నారు:—

"షరతులు లేని సమైక్య ఆంధ్రప్రదేశ్ అనే పేరుతో కొంతమంది నాయకులుచేస్తున్న ప్రకటనలు దురుద్దేశపూర్వకమైనవిగా ఉన్నాయి. ఇది కేవలం ప్రజల దృష్టిని ప్రత్యేక రాష్ట్ర సమస్య నుండి మరల్చి ప్రజల మనస్సులలో గందరగోళం సృష్టించడానికే ఉద్దేశించబడినవి. బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమం జరుగుతున్నంతకాలం అజ్ఞాతంగా ఉండి ఇప్పుడు షరతులులేని సమైక్యరాష్ట్రం సమస్యకు పరిష్కారం అని ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు ప్రకటించడం దురదృష్టకరం.

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు హైదరాబాద్ చర్చలు జరిపింది శాసన సభ్యులతోనూ జిల్లా పరిషత్తు అధ్యక్షులతో. అటువంటప్పుడు వారికి ప్రజలందరు సమైక్యరాష్ట్రం ఒప్పుకుంటారని ఏ విధంగా తెలుసుకొని ప్రధాన మంత్రికి వివరించారో అర్థంగావటంలేదు. ఇదే అదనుగా హైదరాబాద్‌లో తిష్టవేసి ప్రజా వ్యతిరేక చర్యలు అవలంబించిన సమైక్యవాదులు రోజుకొకరు వంతుల వారిగ ముల్కీ రూల్సు రద్దు చేయండంటూ ప్రకటనలు చేయడం చూస్తే సమస్యపై వీరికి గల చిత్తశుద్ధి అర్థమవుతోంది. సుప్రీంకోర్టు తీర్పునిచ్చినప్పుడుగాని ప్రధానమంత్రి పంచసూత్ర పథకాన్ని ప్రకటించినప్పుడుగాని పట్టించుకొనని సమైక్యతావాదులు ఉన్నట్టుండి ప్రత్యేకతలు రద్దు చేయమనడం దురుద్దేశంతో కూడిన ప్రకటనలుగా కనపడుతున్నవి. బ్రహ్మానందరెడ్డిగారికి షరతులులేనిసమైక్య రాష్ట్రమే ప్రజల అభీష్టమని తెలిసి ఉన్నప్పుడు వారి విషయాలను ముందుగానే ఎందుకు చెప్పలేదు ? దాని విషయంలో ఎందుకు చొరవ తీసుకొనలేదో అగమ్యగోచరంగా గత కొంది దినాల క్రితం విద్యార్థి నాయకులు హైదరాబాద్‌లో బ్రహ్మానందరెడ్డి కలిసినప్పుడు ప్రత్యేక రాష్ట్రం విషయంలో ప్రజలతోనే ఉన్నానని హామీ ఇచ్చి ఈ రకమయిన విధమైన ప్రకటనలు చేయడం వారి రాజకీయ అవకాశవాదాన్ని మరోసారి బట్టబయలు చేసింది."

విద్యార్థులు కళాశాలకు వెళ్లకుండా ఉద్యమంలో కొంత స్వతంత్ర దీర్ఘదృష్టి అని ఎవరైనా రాజీకి దిగితే రాజకీయ అవకాశవాదానికి లొంగిపోతే ఆంధ్రజాతి వారిని క్షమించదు. ఆంధ్ర ప్రాంత యువకులు అట్టి చర్యలను ప్రతిఘటిస్తారు. అతుకులబొంత పథకాన్ని తయారుచేసి మరల మరొక ఆందోళనను కల్పించవలదని తద్వారా అభివృద్ధిని కుంటుపరచవద్దని ప్రజల ఏకైక అభీష్టమైనటువంటి, సమస్యకు శాశ్వత పరిష్కారం అయినట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని గుర్తించవలసినదిగా కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాము."

భద్రాచలం, ఏప్రిల్ 16 : భద్రాచలం వడగాడ్పులు తీవ్రంగా విస్తున్నాయి. ఉష్ణోగ్రత 114 డిగ్రీలు వచ్చింది. వడదెబ్బ తగిలిన సంఘటనలు పెక్కు వినవస్తున్నాయి. గిరిజన గ్రామాలలో బావులు ఎండిపోయాయి.



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna, Vijayawada Phones : 75667 7 2 6.